VC NEWS
# వేగుచుక్క
పీడిత ప్రజల గొంతుక...
TELUGU DAILY NEWS
www.veguchukkanews.com
ఆదివారం 14 ఏప్రిల్ 2024
సంపుటి.01 సంచిక.260




## ఐపిఎల్‌లో సంచలన విజయాలు నమోదు

ఛేజింగ్‌లో భారీ స్కోరును ఊఫ్ మనేస్తున్న బ్యాటర్లు

మొన్న గుజరాత్...నిన్న ఢిల్లీ జట్ల విజయం




## బిఆర్ఎస్‌కు ఓటేస్తే మూసీలో వేసినట్లే

ప్రచారంలో కిషన్ రెడ్డి విమర్శలు

## జిల్లా వ్యాప్తంగా అకాల వర్షం




పంట దెబ్బతిందని అన్నదాతల ఆందోళన

## ముస్లిం మైనార్టీల్లో మార్పు




కాంగ్రెస్‌కు అనుకూలంగా నిర్ణయాలు

మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో బహిర్గతం

## కాంగ్రెస్ మెడలు వంచే అంకుశం భారాస



లబ్దిదారులతో కలిసి తానే ఆందోళనకు దిగుతా

ఇచ్చిన హామిలపై ప్రజలు కాంగ్రెస్‌ను నిలదీయాలి

మళ్లీ కాంగ్రెస్‌కు ఓటేస్తే ..మోసం చేస్తారు జాగ్రత్త

ప్రజల పక్షాన పోరాడాలంటే బిఆర్ఎస్ గెలవాలి

చేవెళ్ల ఎన్నికల ప్రచారంలో కెసిఆర్ పిలుపు

**తొమ్మిదిన్నరేళ్ల పాటు నిరంతర కరెంటు ఇచ్చాం. కేసీఆర్ దిగిపోగానే కరెంటు ఎందుకు మాయమైంది? ఇంటింటికీ తాగునీరు అందించిన అద్భుత పథకం మిషన్ భగీరథ.**

చేవెళ్ల: మోసపూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని తెలంగాణ మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. తాము ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన దళిత బంధును ఇవ్వకుంటే లబ్దిదారులను తీసుకొచ్చి, సెక్రటేరియట్ దగ్గర ఉన్న అంబేద్కర్ విగ్రహం దగ్గర దీక్ష చేపడతామని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కేసీఆర్ హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మెడలు వంచి ఆ నిధులు విడుదల చేపిస్తా అన్నారు. చేవెళ్లలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ సభలో పాల్గొన్న కేసీఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చిన పథకాలను ఐక్యరాజ్యసమితి కొనియాడిందన్నారు. ఇతర రాష్ట్రాలు సైతం తాము తీసుకొచ్చిన పథకాలను వారి రాష్ట్రాల్లో అమలు చేయాలని, ఇక్కడికి వచ్చి పరిశీలించి అభినందించాయని కేసీఆర్ పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ దళితులకు 12 లక్షలు ఇస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చి, ఒక్కరికి కూడా ఇవ్వడం లేదన్నారు. ఇప్పుడు కనీసం 10 లక్షలు కూడా ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం దళితుల్ని మోసం చేసిందంటూ కేసీఆర్ మండిపడ్డారు. వారికి దళితబంధు నగదు ఇవ్వకపోతే లబ్దిదారులను తీసుకువచ్చి అంబేద్కర్ విగ్రహం దగ్గర దీక్షకు దిగుతామని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కేసీఆర్ హెచ్చరించారు. ఉచిత కరెంట్, రైతు బంధు ఇవ్వకున్నా, రైతులకు బోనస్ ఇవ్వకున్నా మాకే ఓటేస్తారు అని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తోంది. ఓటు వేసే ముందు ఆత్మవిమర్శ చేసుకోవాలి. లేకపోతే ఏం చేయకున్నా మమ్మల్ని ఎవరు ఏం అనరు అనే అభిప్రాయం కాంగ్రెస్ పార్టీకి వస్తుంది. తెలంగాణ ప్రజలు తస్మాత్ జాగ్రత్త. ప్రభుత్వం మీకు ఇచ్చిన వాగ్దానాలు నెరవేరాలంటే బలమైన ప్రతిపక్షం ఉండాలి, అందుకే మీరు ఓటు వేసే ముందు ఆలోచించండి, ఆత్మవిమర్శ చేసుకోవాలి. మీకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని ప్రభుత్వాన్ని ప్రశ్నించాలి. అందుకు బిఆర్ఎస్‌ను గెలిపిస్తే ప్రజల పక్షాన పోరాడుతామని అన్నారు. బీసీలకు దమ్ముంటే, బీసీలకు పౌరుషం ఉంటే కాసాని జ్ఞానేశ్వర్‌ని గెలిపించండని కాంగ్రెస్ నేత అన్నారు. అందుకే ఇక్కడున్న బలహీనవర్గాల మేధావులకు, విద్యార్థులకు, ఉద్యోగులకు కాసానిని గెలిపించాలని కేసీఆర్ కోరారు. గెలుపు, బీసీల అభివృద్ధికి మలుపు కాబట్టి కాసానిని గెలిపించి చూపించాలన్నారు. బీఆర్ఎస్ పుట్టిందే తెలంగాణ కోసం.. తెలంగాణ ప్రయోజనాల కోసం అని, ఉద్యమం చేసి రాష్ట్రాన్ని సాధించుకున్నాం పోరాటాలు తమకు కొత్త కాదన్నారు. తాను బతికి ఉన్నన్ని రోజులు తెలంగాణ ప్రజల కోసం పోరాడతామన్నారు. 10 ఏళ్లు అధికారం ఇస్తే అన్ని వర్గాల ప్రజలను కడుపులో పెట్టుకొని కాపాడుకున్నాం, కానీ నేడు అన్నీ నా కళ్ల ముందే పోతుంటే చూడలేక చాలా బాధ కలుగుతుందని కేసీఆర్ పేర్కొన్నారు.




## నేడు బిజెపి మేనిఫెస్టో విడుదల

కాంగ్రెస్ హామీలకు ధీటుగా రూపకల్పన

సంకల్ప పత్ర్ పేరుతో రూపొందించిన రాజ్‌నాథ్

మోడీ,అమిత్‌షాల సమక్షంలో విడుదలకు సిద్ధం

## వరంగల్ లోక్‌సభలో రసవత్తర పోటీ




**రంగంలో ముగ్గురూ బిఆర్ఎస్ పాతకాపులే**

**కాంగ్రెస్, బిజెపిలలో బిఆర్ఎస్ జంపింగ్‌లు**

**పూర్తిగా చీలనున్న బిఆర్ఎస్ ఓట్ బ్యాంక్**

**వరంగల్:** వరంగల్ లోక్‌సభకు ఎవరెవరు పోటీ చేస్తారన్న స్పష్టత వచ్చింది. వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ స్థానం నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా డాక్టర్ మారేపల్లి సుధీర్‌కుమార్‌ను పార్టీ అధినేత కేసీఆర్ ప్రకటించారు. మొత్తంగా మూడు పార్టీలు తమ అభ్యర్థులను ప్రకటించాయి. అయితే పోటీ చేస్తున్న ముగ్గురూ బిఆర్ఎస్‌కు చ ఎందిన వారే కావడం గమనార్హం. కడియం కావ్య తొలుత బిఆర్ఎస్ అభ్యర్థిగా ఎంపికయ్యారు. ఆమె పార్టీని వీడడంతో వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యా ఆరూరు రమేశ్‌ను ఎంపిక చేయాలని బిఆర్ఎస్ భావించింది. ఆయన కూడా బిఆర్ఎస్‌ను వీడి బిజెపి టిక్కెట్‌తో బరిలోకి దిగారు. ఈ క్రమంలో హనుమకొండ జిల్లా వాసి, మాదిగ సామాజిక వర్గానికి చెందిన డాక్టర్ సుధీర్‌కుమార్‌ను కెసిఆర్ ఎంపిక చేశారు. ప్రస్తుతం హనుమకొండ జిల్లా పరిషత్తు చైర్మన్‌గా ఆయన కొనసాగుతున్నారు. 2001 నుంచి తెలంగాణ ఉద్యమకారుడిగా, పార్టీకి విధేయుడిగా, అధినేతతో కలిసి పనిచేస్తున్న సుధీర్‌కుమార్ సరైన అభ్యర్థిగా ఉమ్మడి వరంగల్ జిల్లా పార్టీ ముఖ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ మేరకు అందరితో చర్చించి వారి సలహాలు, సూచనల మేరకు అధినేత కేసీఆర్ సుధీర్‌కుమార్ అభ్యర్థిత్వాన్ని ప్రకటించారు. అంతకుముందు వరంగల్ లోక్‌సభ పరిధిలోని పార్టీ ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యేలు, పార్టీ ముఖ్యనేతలతో కేసీఆర్ ప్రత్యేకంగా భేటీ అయ్యారు. వరంగల్ లోక్‌సభ నియోజకవర్గ అభ్యర్థి కోసం బీఆర్ఎస్ అన్వేషణ సాగిస్తోంది. కాంగ్రెస్, బీజేపీలక దీటుగా నిలబడే బలమైన అభ్యర్థి కావాలంటూ అధిష్ఠానం ఆశావహుల జాబితాను వడపోసింది. బీఆర్ఎస్ అభ్యర్థిగా తొలుత కడియం కావ్య పేరును అధిష్ఠానం ఖరారు చేసినా.. అనూహ్యంగా ఆమె బీఆర్ఎ కు రాజీనామా చేసి కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో దిగటంతో గులాబీ శ్రేణులు జీర్ణించుకోలేకపోతున్నాయి. దీంతో వరంగల్ ఓటర్లలో గట్టి పట్టున్న నేతను బరిలో దించాలని ఆ పార్టీ సుధీర్ వైపు మొగ్గు చూపింది. ఇప్పుడు ముగ్గురూ బిఆర్ఎస్ మూలాలున్న అబ్యర్థులు కావడంతో బిఆర్ఎస్ ఓట్లు చీలుతాయన్న బెంగ ఉంది. అలాగే పార్టీని అంటిపెట్టుకుని ఉన్నవవారికి టిక్కెట్ ఇవ్వలేదని కాంగ్రెస్, బిజెపిల్లో చర్చ నడుస్తోంది. తమకు అన్యాయం చేసి ఇతర పార్టీల అభ్యర్థలను తెచ్చుకున్నారన్న విమర్శలు కూడా రెండు పార్టీల్లో ఉన్నాయి. ఈ క్రమంలో కడియం కావ్య గెలుపు కోసం కాంగ్రెస్ శ్రేణులు ఏమాత్రం కృషి చేస్తాయన్నది చూడాలి. అలాగే ఆరూరికి కూడా బిజెపి శ్రేణులు సహకరిస్తాయా అన్న చర్చ కూడా సాగుతోంది. వరంగల్ రాజకీయాలు చూస్తే అవుననే అనిపిస్తున్నాయి. కడియం శ్రీహరి కూతురు కడియం కావ్యకు వరంగల్ పార్లమెంట్ టికెట్ ఇవ్వడాన్ని ఆ పార్టీ శ్రేణులు, ఆశావహులు ఇప్పటికీ జీర్ణించుకోలేక పోతున్నారు. కడియం శ్రీహరి తన కూతురు విజయం కోసం విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. కాంగ్రెస్ నేతలు శ్రేణులు కావ్య బరిలో ఉండడాన్ని అంగీకరించడం లేదు. కడియం శ్రీహరి ఆయన కూతురు కాంగ్రెస్ లో చేరడంతో పాటు టికెట్ కేటాయించడంపై ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ లో అసంతృప్తి కొనసాగుతూనే ఉంది. జిల్లాలోని కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, ముఖ్య నేతలు కడియం శ్రీహరిని మనస్ఫూర్తి గా అంగీకరించడంలేదన్న విమర్శలు ఉన్నాయి. కడియం కావ్య విజయం కోసం కృషి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, అధిష్టాన పెద్దలు చెబుతున్నారు. పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉండాని, విజయం సాధిస్తేనే మనుగడ ఉంటుందని హెచ్చరిస్తున్నారు. అలాగే బిజెపి కూడా ఇలాంటి సందేశాన్నే పంపుతోంది. ఇకపోతే కడియం కావ్య అభ్యర్థిత్వం ఖరారైన నాటి నుండి ఆశావాహులు పార్టీ కార్యకలాపాలకు దూరంగా ఉంటున్నారన్న విమర్శలు కూడా ఉన్నాయి. వరంగల్

పార్లమెంటు టికెట్ కోసం పదుల సంఖ్యలో పోటీ పడ్డ ప్రధానంగా ఐదుగురు పేర్లు వినిపించాయి. ఎప్పుడైతే కడియం కావ్యకు టికెట్ ఖరారు కావడంతో ఆశావాహులంతా ఒక్కసారి అసంతృప్తి గురై పార్టీకి దూరంగా ఉంటున్నారు. పార్టీ కోసం పనిచేసిన వారిని కాదని రెండు రోజుల ముందు వచ్చిన వారికి టిక్కెట్ ఇవ్వడం ఏమిటని ముఖ్య నేతల వద్ద ఆవేదనను వెళ్లగక్కారు. మరోవైపు కడియం శ్రీహరి తన కూతుర్ని వెంటవేసుకొని మండల, నియోజకవర్గ కార్యకర్తల సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఈ సమావేశాల్లో కార్యకర్తల, ద్వితీయ శ్రేణి నేతల అసంతృప్తి బయట పడుతూనే ఉంది. జిల్లాలోని ప్రజా ప్రతినిధులు, ముఖ్య నేతలు కడియం చేరికపై అసంతృప్తితో ఉన్నా అధిష్టానం నిర్ణయం కావడంతో తప్పని పరిస్థితిలో కలసి నడుస్తున్నారు. అంతేకాకుండా బీజేపీ, బీఆర్ఎస్ లకు కడియం శ్రీహరి టార్గెట్ గా మారారు.




## కాంగ్రెస్ మెరుగైన ఫలితాలు సాధిస్తుంది

ఇండియా కూటమికి మంచి ఫలితాలు వస్తాయి

కాంగ్రెస్ సీనియర్ నేత చిదంబరం

## తెలంగాణ రాజకీయాలను భ్రష్టు పట్టించిన కెసిఆర్

మహబూబ్‌నగర్: తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం తీవ్ర కలకలం రేపుతోన్న వ్యవహారంలో తవ్వేకొద్దీ కొత్త విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ కేసు రోజుకో మలుపు తిరుగుతోంది. అయితే ఈ ఫోన్ ట్యాపింగ్‌పై కాంగ్రెస్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. కెటిఆర్ చేస్తున్న సవాళ్లపై తీవ్రంగా స్పందించారు. తెలంగాణలో భ్రష్టు రాజకీయాలను ప్రవేశ పెట్టి సవాళ్లు విసరడం ద్వారా తప్పులను కప్పిపుచ్చలేరని అన్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం నాడు ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి, ఏఐసీసీ సెక్రటరీ సంపత్ కుమార్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యెన్నం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ... కేటీఆర్ మేనేజ్‌మెంట్ కోటాలో ఎమ్మెల్యే అయ్యారని ఎద్దేవా చేశారు. కల్వకుంట్ల కుటుంబం చేయరాని తప్పుడు పనులన్నీ చేసిందని మండిపడ్డారు. కేటీఆర్ ఫోన్ ట్యాపింగ్ చేశాడని సీఎం రేవంత్‌రెడ్డి అనలేదని.. సిరిసిల్లాలో ఫోన్ ట్యాపింగ్ జరిగిందనే అనుమానాలున్నాయని అభిప్రాయం వ్యక్తం చేశారని అన్నారు. లై డిటేక్టర్ టెస్ట్‌కి రేవంత్ సిద్ధమా అని కేటీఆర్ అనడం తప్పని చెప్పారు. విచిత్రమైన, నీచమైన సంస్కృతిని తెలంగాణ రాజకీయాల్లో ప్రవేశపెట్టి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారని ధ్వజమెత్తారు. ఒక ముఖ్యమంత్రి మీద అవాకులు, చెవాకులు పేలడం కేటీఆర్, బీఆర్ఎస్ నేతలకు సరికాదన్నారు. కేటీఆర్ చెల్లి కవిత తీహార్ జైల్లో ఉందని.. ఇంకో వైపు ఫోన్ ట్యాపింగ్‌లు రోజుకోక మలుపు తిరుగుతున్నాయని అన్నారు. కేసీఆర్‌కి తెల్వకుండా ఇవ్వన్నీ జరిగే అవకాశం ఉండదన్నారు. తెలంగాణ రాకముందు కేసీఆర్ కుటుంబ ఆస్తులు ఎన్ని.. ఇప్పుడెన్ని ఉన్నాయని ప్రశ్నించారు. ఆస్తులు ఎలా సంపాదించారో దానిపై లై డిటేక్టర్ టెస్ట్‌కి కేటీఆర్ సిద్ధమా అని సవాల్ విసిరారు. నిజాయతీ గల పోలీసులను రేవంత్ ప్రభుత్వం నియమించిందని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఫోన్ ట్యాపింగ్ ఎవరి ఆదేశాల మేరకు జరిగాయో త్వరలో బయటపెడతామని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి హెచ్చరించారు. కాంగ్రెస్ 6 గ్యారంటీలను ప్రజల్లోకి తీసుకెళ్లామని ఏఐసీసీ సెక్రటరీ సంపత్ కుమార్ అన్నారు.పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి వంశీ చందర్‌రెడ్డిని ఎంపీగా గెలిపించాలని కోరారు. ప్రతి పోలింగ్ బూత్ స్థాయి ఇన్‌చార్జిలు ఎంపీ ఎన్నికల కోసం కష్టపడాలని సూచించారు. పాంచ్ న్యాయ్, పచ్చీస్ గ్యారంటీలను ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ కచ్చితంగా నెరవేరుస్తారన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ మహబూబ్‌నగర్ ఎంపీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించి.. ఈ విజయాన్ని రేవంత్ రెడ్డికి బహుమానంగా ఇస్తామని సంపత్ కుమార్ తెలిపారు.

## నేడు బిజెపి మేనిఫెస్టో విడుదల

**న్యూఢిల్లీ:** సంకల్ప పత్ర్ పేరుతో భారతీయ జనతా పార్టీ లోక్ సభ ఎన్నికల కోసం మేనిఫెస్టోను ఆదివారం విడుదల చేయనుంది. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఏప్రిల్ 14న మేనిఫెస్టో విడుదల చేయనున్నారు. రక్షణమంత్రి రాజ్ నాథ్ సింగ్ ఆధ్వర్యంలో మేనిఫెస్టోను సిద్ధం చేశారు. ప్రజల అభిప్రాయాలు సేకరించిన తర్వాత మేనిఫెస్టో తయారు చేసింది ఆ కమిటీ. ప్రధానమంత్రి నరేంద్రమోడీ, జాతీయాధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్ తదితరులు ఈ సంకల్ప పత్రాన్ని ఆవిష్కరించనున్నారు. మోడీ గ్యారెంటీ, వికసిత భారత్ థీమ్‌తో మేనిఫెస్టోను రూపొందించినట్లు బీజేపీ వర్గాలు చెబుతున్నాయి. అభివృద్ధి, దేశ శ్రేయస్సు, యువత, మహిళలు, పేదలు, రైతులే ప్రధాన అజెండాగా దీన్ని తీర్చిదిద్దినట్లు తెలుస్తోంది. సంకల్ప పత్రం కోసం దాదాపు 15 లక్షల సూచనలు రాగా.. ఇందులో 4 లక్షలకు పైగా అభిప్రాయాలను ప్రజలు నమో యాప్ ద్వారా తెలియజేశారు. మేనిఫెస్టో కోసం 15 లక్షల సూచనలు బీజేపీకి వచ్చాయి. వాటిలో 4 లక్షల సూచనలు నమో యాప్ ద్వారా, 11 లక్షల సలహాలు వీడియోల రూపంలో వచ్చాయి. 27 మందితో కూడిన బీజేపీ ఎన్నికల మేనిఫెస్టోకు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కో-ఆర్డినేటర్‌గా, కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ కో-కోఆర్డినేటర్‌గా ఉన్నారు.వాటన్నంటిని పరిశీలించిన కమిటీ మేనిఫెస్టోను రూపొందించినట్లు పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. అన్ని రాష్ట్రాలకు చెందిన కీలక హామీలు మేనిఫెస్టోలో ఉండే అవకాశం ఉంది. అభివృద్ధి భారతం లక్ష్యంగా మహిళలు, యువత, పేదలు, రైతుల అభ్యున్నతికి మేనిఫెస్టో భరోసా ఇవ్వనుంది. సాధించగలిగిన హామీలను మాత్రమే ఇవ్వడం, ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడం మేనిఫెస్టో ప్రధాన ఉద్దేశంగా చెప్పనుంది. కల్చరల్ నేషనలిజంపై దృష్టిసారిస్తూ 2047 నాటికి అభివృద్ధి భారతం సాధిస్తామనేది మోదీ ప్రధాన గ్యారెంటీగా ఉండనుంది. 'సబ్ కా సాథ్ సబ్‌కా వికాస్, సబ్‌కా విశ్వాస్ సబ్‌కా ప్రయాస్' అనే మంత్రంతో సంకల్ప్ పత్ర ఉటుందని బీజేపీ వర్గాలు చెబుతున్నాయి. కాంగ్రెస్ పార్టీ న్యాయ పత్రం పేరుతో మేనిఫెస్టోను విడుదల చేసింది. పంచ న్యాయాలు, 25 గ్యారంటీలను అందులో ప్రకటించింది. ఇక దేశ వ్యాప్తంగా ఏడు విడతల్లో పోలింగ్ జరగనుంది. తొలి విడత ఏప్రిల్ 19న ప్రారంభం కాగా.. ఏప్రిల్ 26న రెండో విడత, మే 7, 13, 20, 25, జూన్ 1న పోలింగ్ జరగనుంది. జూన్ 4న ఎన్నికల ఫలితాలు రిలీజ్ కానున్నాయి. ఈసారి 400కు పైగా సీట్లు సాధిస్తామని బీజేపీ ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఇక ప్రతిపక్షాల ఇండియా కూటమి కూడా విజయకేతన ఎగురవేస్తామని ఆశాభావం వ్యక్తం చేస్తోంది. మరోవైపు దేశంలో లోక్‌సభ ఎన్నికల హడావుడి ఊపందుకుంది. ప్రధాన పార్టీలు ప్రచారాన్ని హోరెత్తిస్తున్నాయి. ఓటర్లను ఆకర్షించేందుకు రకరకాల హామీలు ఇస్తున్నాయి. ఇక ప్రస్తుతం అధికారంలో ఉన్న బీజేపీ మూడోసారి కేంద్రంలో అధికారం చేపట్టి హ్యాట్రిక్ కొట్టాలని భావిస్తోంది. ఇందులో భాగంగానే తన ప్రచారాన్ని ముమ్మరం చేసింది. ప్రధాని మోదీ దేశవ్యాప్తంగా రోడ్‌షోలు, సభలు నిర్వహిస్తున్నారు. ఈ పదేళ్లలో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తున్నారు. ఇక ఇప్పుడు కమలం పార్టీ లోక్‌సభ ఎన్నికలకు మేనిఫెస్టో రిలీజ్ చేసేందుకు సిద్ధమైంది. ప్రతిపక్ష పార్టీ కాంగ్రెస్ ఇప్పటికే లోక్‌సభ ఎన్నికలకు 'న్యాయ పత్ర' పేరుతో మేనిఫెస్టో రిలీజ్ చేసిన విషయం తెలిసిందే. దీనికి ధీటుగా బీజేపీ మేనిఫెస్టోను విడుదల చేయనుంది.

## ఐపిఎల్‌లో సంచలన విజయాలు నమోదు



**న్యూఢిల్లీ:** ఐపీఎల్‌లో సంచలనాలు నమోదవుతున్నాయి. ఎంతటి స్కోరును అయినా సునాయాసంగా ఛేజింగ్ చేస్తున్నారు. మొన్నటికి మొన్న గుజరాత్ టైటాన్స్, శుక్రవారం రాత్రి న్యూఢిల్లీ జట్లు ఛేజింగ్‌లో అవలీలగా గెలుపొందారు. దాదాపు 200కు చేరువలో స్కోరు ఉన్నా ఊఫ్‌మనిపిస్తున్నారు. ఈ క్రమంలో శుక్రవారం రాత్రి మ్యాచ్ చూసిన వారికి ఇదే విషయం అవగతం అవుతుంది. ఛేజింగ్ చేసే వారు గెలవడం ఖాయమన్నరీతిలో ఐపిఎల్ సాగుతోంది. లక్నో సూపర్ జెయింట్స్ కు ఢిల్లీ దిమ్మతిరిగే షాక్ ఇచ్చింది. వరుసగా మూడు విజయాలతో మంచి ఊపు మీదున్న లక్నోకు పంత్ సేన ఝలక్ ఇచ్చింది. తొలుత బంతితో లక్నోను తక్కువ పరుగులకే కట్టడి చేసిన ఢిల్లీ... తర్వాత మరో 11 బంతులు మిగిలి ఉండగానే ఆరు వికెట్ల తేడాతో లక్ష్యాన్ని ఛేదించి విజయం సాధించింది. పాయింట్ల పట్టికలో చివరి స్థానంలో ఉన్న ఢిల్లీ ఇచ్చిన షాక్‌తో.. లక్నో విజయాలకు బ్రేక్ పడింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన లక్నో నిర్ణీత 20 ఓవర్లలో ఏడు వికెట్ల నష్టానికి 167 పరుగులు చేసింది. అనంతరం ఢిల్లీ మరో 11 బంతులు మిగిలి ఉండగానే లక్ష్యాన్ని ఛేదించింది. మ్యాచ్‌లో టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన లక్నోను ఢిల్లీ బౌలర్లు కట్టడి చేశారు. ఆరంభంలో లక్నో ఓపెనర్లు ధాటిగానే ఆడారు. 3 ఓవర్లలో 28 పరుగులు జోడించారు. క్వింటన్ డికాక్‌ను అవుట్ చేసి లక్నో పతనాన్ని ఖలీల్ అహ్మద్ ఆరంభించాడు. 13 బంతుల్లో నాలుగు ఫోర్లతో 19 పరుగులు చేసి డికాక్ అవుటయ్యాడు. దేవదత్ పడిక్కల్‌ను కూడా ఖలీల్ అహ్మద్ అవుట్ చేయడంతో 41 పరుగులకే లక్నో రెండు వికెట్లు కోల్పోయింది. డికాక్, పడిక్కల్ అవుటైనా క్రీజులో ఉన్నంతసేపు లక్నో సారథి రాహుల్ ధాటిగానే ఆడాడు. 22 బంతుల్లో అయిదు ఫోర్లు, ఒక సిక్సుతో 39 పరుగులు చేసిన రాహుల్‌ను... కుల్‌దీప్ యాదవ్ అవుట్ చేశాడు. ఆ తర్వాత స్టోయినీస్ ఎనిమిది, నికోలస్ పూరన్ సున్నా... దీపక్ హుడా పది పరుగులు చేసి వెంటవెంటనే అవుటయ్యారు. ఒకే ఓవర్లో స్టోయినిస్, పూరన్‌ను అవుట్ చేసిన కుల్‌దీప్ యాదవ్ లక్నోను కోలుకోలేని దెబ్బ కొట్టాడు. నపూరన్‌ను అద్భుత బంతితో బౌల్డ్ చేసిన బంతిని చూసి తీరాల్సిందే. వరుసగా వికెట్లు పడుతున్నా లక్నో బ్యాటర్ ఆయుష్ బదోని లక్నోను ఆదుకున్నాడు. ఆరంభంలో ఆచితూచి ఆడిన బదోని అర్ధ శతకంతో లక్నోకు పోరాడే స్కోరును అందించాడు. 35 బంతుల్లో అయిదు ఫోర్లు, ఒక సిక్సర్‌తో బదోని 55 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. చివర్లో అర్షద్‌ఖాన్ 16 బంతుల్లో 2 ఫోర్లతో 20 పరుగులు చేశాడు. బదోని పోరాటంతో లక్నో నిర్ణీత 20 ఓవర్లలో ఏడు వికెట్ల నష్టానికి 167 పరుగులు చేసింది. 168 పరుగుల లక్ష్య ఛేదనతో బరిలోకి దిగిన ఢిల్లీకి పర్వాలేదనిపించే ఆరంభం దక్కింది. తొలి వికెట్‌కు... పృథ్వీ షా-వార్నర్ 23 పరుగుల జోడించారు. ఎనిమిది పరుగులు చేసిన వార్నర్‌ను యశ్ ఠాకూర్ బౌల్డ్ చేసి లక్నోకు బ్రేక్ ఇచ్చాడు. కానీ పృథ్వీ షా, జేక్ ఫ్రెషర్ మెక్‌గర్క్ ఢిల్లీని విజయం దిశగా నడిపించారు. రవి బిష్ణోయ్ వేసిన ఏడో ఓవర్‌లో 32 పరుగులు చేసిన పృథ్వీ ఔటయ్యాడు. పృథ్వీ అవుటైనా మెక్‌గర్క్ ధాటిగా ఆడాడు. 13వ ఓవర్‌లో వరుసగా మూడు సిక్సులు కొట్టి మ్యాచ్‌ను ఢిల్లీ వైపునకు తిప్పేశాడు.

# ముస్లిం మైనార్టీల్లో మార్పు

**హైదరాబాద్:** ఆయా రాం గయా రాంల వ్యవహారాలను పక్కనపెడితే తెలంగాణలో మరో కీలక పరిణామం చోటుచేసుకుంటోంది. అదే ముస్లింల వైఖరిలో వస్తున్న మార్పు. రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి ముస్లింలు కేసీఆర్‌కు అండగా ఉంటూ వచ్చారు. మజ్లిస్ అధినేత అసదుద్దీన్ ఒవైసీకి ప్రగతి భవన్ తలుపులు ఎల్లవేళలా తెరిచే ఉండేవి. అయితే ఇప్పుడు ముస్లింల వైఖరిలో మార్పు కొట్టొచ్చినట్టు కనిపిస్తోంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇది స్పష్టంగా కనిపించింది. ఇందుకు ప్రధాన కారణం బీజేపీని వ్యతిరేకించడమే. కర్ణాటకలోని ముస్లింలు అంతా ఏకతాటిపైకి వచ్చాక కాంగ్రెస్ పార్టీ వైపు నిలబడ్డారు. ఫలితంగా జేడీఎస్‌కు పరాభవం ఎదురైంది. మిగతా రాష్ట్రాలలో మాదిరి కర్ణాటకలో కూడా ముస్లింల ఓట్ల ఆధారంగా పోటీ చేయాలనుకున్న మజ్లిస్ అధినేత ఒవైసీని కర్ణాటకలోని ముస్లిం మత పెద్దలు ప్రతిఘటించారు. ముస్లిం ఓట్లను చీల్చి బీజేపీకి లబ్ది చేకూర్చే ప్రయత్నాలను సహించబోమని తేల్చి చెప్పారు. దీంతో కర్ణాటక ఎన్నికల్లో మజ్లిస్ పార్టీ పోటీ చేయకుండా ఉండిపోవాల్సి వచ్చింది. ఈ పరిణామాలను గమనించిన తెలంగాణలోని ముస్లింలు కూడా జాతీయ స్థాయిలోగానీ, రాష్ట్ర స్థాయిలోగానీ కాంగ్రెస్‌కు అండగా నిలవాలన్న అభిప్రాయానికి వచ్చినట్టు వివిధ పరిశీలనల్లో వెల్లడైంది. దీనికితోడు బీజేపీతో భారతరాష్ట్ర సమితి లోపాయికారీ అవగాహన కుదుర్చుకుందన్న అభిప్రాయం బలపడుతుండటం తో ముస్లిం మైనారిటీలు కాంగ్రెస్‌కు అనుకూల నిర్ణయం తీసుకున్నారు. ముస్లిం మైనారిటీల్లో వస్తున్న ఈ మార్పును బీఆర్ఎస్ ముఖ్య నాయకులు కూడా గమనిస్తున్నారు. తమ సర్వేలలో కూడా ఈ విషయం స్పష్టమవుతోందని వారు అంగీకరిస్తున్నారు. భారతీయ జనతా పార్టీతో లోపాయికారీ ఒప్పందం కుదిరిందన్న ప్రచారం తమ కొంప ముంచచిందని ఆందోళన చెందుతున్నారు. ముస్లింలలో వస్తున్న ఈ మార్పు అక్కడితో ఆగకుండా క్రైస్తవులకు కూడా విస్తరిస్తుందని బీఆర్ఎస్ ముఖ్యులు భయపడుతున్నారు.



2014, 2018 ఎన్నికల్లో తమకు అండగా ఉన్న ఈ రెండు వర్గాలూ దూరం కావడం వల్లనే అధికారం కోల్పోయామని అంగీకరించారు. ఈ పరిణామాలన్నీ కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా మారుతున్నాయి.
ప్రస్తుతానికి ఊపు మీద ఉన్న కాంగ్రెస్ పార్టీని అదను చూసి దెబ్బకొట్టాలని ముఖ్యమంత్రి కేసీఆర్ కొన్ని అస్త్రాలను సిద్ధం చేసుకున్నారు. క్షేత్రస్థాయిలో ప్రజల్లో వస్తున్న మార్పును గమనిస్తున్న అధికార పార్టీ ఎమ్మెల్యేలు మాత్రం భరోసాగా ఉన్నారు. గ్రామాల్లో తమ పార్టీ బలంగా ఉందని ఇప్పటిదాకా భావించామని, ఇప్పుడు తాము చేయించుకుంటున్న సర్వేలలో ఆ పరిస్థితి లేదని, గ్రామాలలో కూడా వ్యతిరేకత పెరుగుతున్నట్టు స్పష్టమవుతోందని బిఆర్ఎస్ నేతలు చెబుతున్నారు. కారణాలు ఏమైనా కేసీఆర్ పట్ల ప్రజల్లో వ్యతిరేకత నెలకొన్నదన్న మాట నిజం. రాజకీయ వాతావరణం అనుకూలంగా ఉన్నప్పటికీ రాష్ట్ర కాంగ్రెస్‌లో గొడవలు ఏర్పడకుండా కాంగ్రెస్ కూడా కఠినంగానే ఉంటోంది. సోనియాగాంధీ ప్రత్యేకంగా దృష్టి సారించడంతోపాటు రాహుల్ గాంధీ,ప్రియాంకా గాంధీలకు తగిన సూచనలు చేస్తున్నారు. తెలంగాణలో పరిస్థితులు కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా మారుతున్నందున అందరితో సమన్వయం చేసుకుంటూ ముందుకు తీసుకు వెళ్లగలిగితే పార్లమెంట్ ఎన్నికల్లోనూ విజయం సాధించగలమని భావిస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో విజయం తరవాత కాంగ్రెస్ పార్టీ మరింత పుంజుకొంటున్నది. ఈ నేపథ్యంలో ఢిల్లీ పెద్దల వ్యూహాలు ఏ విధంగా ఉండబోతున్నాయో చూడాలి.
సీమాంధ్రులు, ముఖ్యంగా కమ్మ సామాజిక వర్గానికి చెందిన వారు మొన్నటి ఎన్నికల్లో బిఆర్ఎస్ వెంట నడిచారు. ఇప్పుడు ఫోన్ ట్యాపింగ్, భూ దందాలు బయటపడుతున్నాయి. ఈ క్రమంలో పలు స్థానాలలో గెలుపోటములను ప్రభావితం చేయగలరు. ఈ నేపథ్యంలో రానున్న ఎన్నికల్లో ఆ వర్గం ఏ వైఖరి తీసుకుంటుందన్నది ఆసక్తికరంగా మారింది. కమ్యూనిస్టులు కూడా కాంగ్రెస్ వెంటే ఉండడంతో విజయం సునాయాసం అవుతుందని కాంగ్రెస్ భావిస్తోంది. అయితే బిజెపి ఎలా ఢీకొంటారన్నదే ముఖ్యం.

## కాంగ్రెస్ మెరుగైన ఫలితాలు సాధిస్తుంది

**న్యూఢిల్లీ:** తమిళనాడు, కేరళ రాష్ట్రాల్లో 'ఇండియా' కూటమి అద్భుతమైన విజయాన్ని సాధిస్తుందని సీనియర్ కాంగ్రెస్ నేత పి. చిదంబరం ఆశాభావం వ్యక్తం చేశారు. శనివారం ఉదయం పీటీఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో చిదంబరం మాట్లాడుతూ.. 'నేను అన్ని రాష్ట్రాల గురించి మాట్లాడలేను. కానీ తమిళనాడులో ఇండియా కూటమి తిరుగులేని విజయాన్ని నమోదు చేస్తుందని నేను గట్టిగా నమ్ముతున్నాను. కేరళలో యూడీఎఫ్, ఎల్‌డీఎఫ్ ఫ్రంట్ 20 సీట్లను గెలుస్తాయి. అక్కడ బీజేపీ ఒక్కసీటు కూడా గెలవకపోవచ్చు. ఇక కర్ణాటక, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వాలు ప్రజాదరణ పొందాయి. 2019 కంటే కాంగ్రెస్‌కు ఈసారి ఎక్కువ సీట్లే వస్తాయి' అని చిదంబరం చెప్పుకొచ్చారు. రానున్న లోక్‌సభ ఎన్నికల్లో విజయావకాశాల గురించి సీనియర్ కాంగ్రెస్ నేత పి. చిదంబరం ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తమ పార్టీ గత లోక్‌సభ ఎన్నికలకంటే ఎక్కువ సీట్లే ఈ ఎన్నికల్లో గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ సారి కాంగ్రెస్ పార్టీ మెరుగైన పనితీరును కనబరుస్తుందని అన్నారు. హర్యానా, ఉత్తరప్రదేశ్, బీహార్, జార్ఖండ్, ఢిల్లీలో 'ఇండియా' కూటమికి మంచి ఫలితాలు వస్తాయని ఆయన పేర్కొన్నారు. కాగా, 2019 లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ 52 సీట్లు గెలుచుకున్న విషయం తెలిసిందే.

## మద్దు ధరలకే ధాన్యం కొనుగోళ్లు

**హైదరాబాద్:** రైతుల బాగుకోసం ప్రభుత్వం ఎప్పుడూ కృషి చేస్తూనే ఉందని సివిల్ సప్లై కమిషనర్ డీఎస్ చౌహాన్ అన్నారు. ధాన్యం కొనుగోళ్లలో దళారుల మాట నమ్మవద్దన్నారు. 2350 నుంచి 2900 వరకు ధాన్యం కొనుగోలు క్వింటాలుకు ధర పెట్టి కొనుగోళ్లు జరుగుతున్నాయన్నారు. ఎమ్ఎస్‌పీ కంటే ఎక్కువ ధరకు ధాన్యం కొనుగోలు రాష్ట్రంలో జరుగుతుందని తెలిపారు. త్వరలో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ఫీల్డ్ విజిట్ చేయబోతున్నామన్నారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ... రైతులు తప్పుడు ప్రచారాన్ని నమ్మొద్దని కోరారు. గతనెల 25వ తేది నుంచి ధాన్యం కొనుగోలు ప్రారంభించామని.. 7149 కేంద్రాల్లో కలిపి 1.87 ఎల్ఎంటీ ధాన్యం కొనుగోలు చేశామని వెల్లడించారు. ఇప్పటి వరకు అత్యధికంగా నిజామాబాద్‌లో 1లక్ష ఎల్ఎంటీ, కామారెడ్డిలో 11వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని చెప్పారు. ధాన్యం కొనుగోలు పక్రియలో కావాల్సిన యంత్రాలు సిద్ధం చేశామన్నారు. ధాన్యం ఎండపెట్టకుండా పొలం నుంచి బ్యాగ్‌లోకి ఆర్వెస్టర్ ద్వారా కోపిస్తే కొంత రైతులు నష్టపోతున్నారన్నారు. జూన్ 30 వరకు ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేస్తుందన్నారు. ధాన్యం పూర్తిగా ఎండిన తర్వాత అమ్మితే ఎంఎస్‌పీ రేటు వస్తుందని.. రైతులు అర్థం చేసుకోవాలని సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా 56 చెక్ పోస్టులను ఏర్పాటు చేసి.. బయట నుంచి రాష్ట్రానికి రాకుండా నిబంధనలు ఉన్నాయన్నారు. ఐరేసేస్ స్కాన్ వల్ల రైతులకు ఎలాంటి నష్టం లేదని స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోలు తరువాత రెండు రోజుల్లోనే రైతులకు డబ్బులు అందిస్తున్నామన్నారు. రైస్ మిల్లర్ల బకాయిలు మొదలు పెట్టామని... కొందరు మిల్లర్లు వసూళ్లకు భయపడి ఇతర దేశాలకు పారిపోయారన్నారు. మూడు నెలల్లో 6 వేల కోట్ల లోన్స్ తగ్గించామన్నారు. నిబంధనలు పాటించని మిల్లర్లపై కఠినమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. మిల్లర్లు బియ్యాన్ని బయట రాష్ట్రానికి వెళ్లకుండా చెక్‌పోస్ట్‌లు ఏర్పాటు చేశామన్నారు. మిల్లర్ల విషయంలోనే కాదు అధికారుల నిర్లక్ష్యం ఉంటే చర్యలు తప్పవని అన్నారు. నాలుగు ఏళ్లుగా పెండింగ్‌లో రవాణా బకాయిలు రూ.900 కోట్లు క్లియర్ చేశామన్నారు. రెవెన్యూ రికవరీ యాక్ట్ ద్వారా తప్పించుకుని తిరిగే వారిని వదిలి పెట్టే ప్రసక్తే లేదన్నారు. ఇప్పటి వరకు రైతులకు రూ.400 కోట్ల వరకు డబ్బులు ఇవ్వడం జరిగిందన్నారు. గత ఐదేళ్లుగా కేంద్రం, రాష్ట్రం, ఎఫ్‌సీఐ నుంచి రావాల్సిన బకాయిలు ఫస్ట్ సిట్టింగ్‌లోనే వందల కోట్ల రూపాయలు వచ్చాయన్నారు.
మార్కెట్ యార్డులలో సమస్యలు లేకుండా చర్యలు చేపట్టామన్నారు. జనగాంలో జరిగిన సమస్యపై చర్యలు చేపట్టామని... భవిషత్‌లో సమస్య రాకుండా జాగ్రత్తలు తీసుకున్నామన్నారు.

## బిఆర్ఎస్‌కు ఓటేస్తే మూసీలో వేసినట్లే ప్రచారంలో కిషన్ రెడ్డి విమర్శలు

**హైదరాబాద్:** బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేస్తే, అది మూసీ నదిలో వేసినట్లేనని కేంద్రమంత్రి, బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి కిషన్‌రెడ్డి అన్నారు. బిఆర్ఎస్ అవినీతికి కేంద్రంగా మారడంతో ప్రజలు తిప్పికొట్టారని అన్నారు. కుటుంబ పాలనకు బిజెపి వ్యతిరేకమని అన్నారు.
శనివారం గుడిమల్కాపూర్ నుంచి మెహిదీపట్నం, పద్మనాభనగర్‌లో బైక్‌ర్యాలీ రోడ్‌షోను నిర్వహించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ మూడోసారి నరేంద్రమోదీని గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. దేశ ప్రజల కోసం అహర్నిషలు కష్టపడుతున్న మహోన్నతమైన వ్యక్తి నరేంద్రమోదీ అని ఆయన కొనియాడారు. నాంపల్లి నియోజకవర్గంలో ఓట్లు చీలకుండా మనమంతా ఐక్యంగా ఉండి బీజేపీని గెలిపించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఆయన వెంట బీజేపీ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు గౌతమ్, జిల్లా బీజేపీ అధికార ప్రతినిధి అన్నపురం రమేశ్‌కుమార్, ఎస్సీ మోర్చా అధ్యక్షుడు రాహుల్‌చంద్ర, డివిజన్ అధ్యక్షులు ముఖేశ్, జనార్ధన్‌రావు, విజయ్, బీజేపీ నాయకులు దేవర శ్రీనివాస్, దేవర తదితరులు ఉన్నారు.

## జిల్లా వ్యాప్తంగా అకాల వర్షం

**పంట దెబ్బతిందని అన్నదాతల ఆందోళన**

**నిజామాబాద్:** నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా వర్షం కురిసింది. పలుచోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన ఈదురుగాలులు వీచాయి. ఉదయం నుంచి జిల్లా అంతటా వర్షం పడింది. అయితే అకాల వర్షాల వర్షంతో అన్నదాతలు కన్నీరుమున్నీరవుతున్నారు. వరి, మొక్కజొన్న, పొద్దుతిరుగుడు పంటకు నష్టం కలిగిందని వాపోయారు. బాన్సువాడ, బీర్కూరు మండల కేంద్రంలోని మార్కెట్‌లో రైతులు పంటను ఆరబెట్టగా వర్షానికి పూర్తిగా తడిసిపోయింది. అకాల వర్షాలతో ధాన్యం కొనుగోళ్లు నిలిచిపోయాయి. కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యం తడిసిముద్దయింది. దీంతో రైతులు దిక్కుతోచని పరిస్థితుల్లో ఆందోళ చెందుకున్నారు. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసి ప్రభుత్వం తమను ఆదుకోవాలని రైతలను ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. కాగా, కామారెడ్డి, సంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో కూడా శనివారం ఉదయం వర్షం కురిసింది.

# ఓట్ల కోసం అంబేద్కర్ జపం !

దళిత జనోద్ధరణలో అన్ని పార్టీలది ఒకటే విధానంగా ఉంది. నేటికీ దళితుల అభివృద్ధికి పక్కా ప్రణాళికలు లేవు. వారిని ఓటుబ్యాంక్‌గా చూస్తున్నారు తప్ప తమలో ఒకరిగా చూడడం లేదు. దీనికితోడు దళితుల్లో ఉపకులాల ద్వారా వారి ఐక్యతను దెబ్బతీస్తున్నారు. అలాగే మాల, మాదిగ అంటూ దళితులే రోడ్డెక్కేలా చేస్తున్నారు. దీని ఆధారంగా ఓట్లు కొల్లగొట్టే ప్రయత్నాల్లో ఉన్న ఆయా పార్టీల పన్నాగాలను దళితులు గుర్తించడం లేదు. ఏటా అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించి ఆయన విగ్రహాలకు దండలేయడం...కొత్తగా విగ్రహాలు పెట్టడం వరకే ప్రభుత్వాలు బాధ్యత వహిస్తున్నాయి. భారీ విగ్రహాలను పెట్టి దళితజనోద్ధరణ అంటూ కాలం గడిపేస్తున్నారు. నేతలు కూడా అంబేద్కర్ విగ్రహాలను పెట్టాలన్న డిమాండ్ తీసుకుని వచ్చి వారిని తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు సాగిస్తున్నారు. ఈ రకంగా వారిని ఎప్పటికప్పుడు మోసం చేస్తున్నారు. స్వాతంత్ర్యానంతరం దళితులను ఓటు బ్యాంకుగా వాడుకుం టున్నారే తప్ప వారిని తోటి మానవులుగా రాజకీయ నాయకులు భావించడం లేదు. వారికి సమాజంలో గౌరవం దక్కేలా అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం లేదు. గ్రామాల్లో ప్రజలమధ్య వైషమ్యాలు లేకున్నా నాయకుల ఆలోచనలో అవి ఉన్నాయనడానికి మన నాయకుల తీరే నిదర్శనం. అంబేద్కర్ ఆశయాలను పాటించడం.. ఆయన ప్రవచించిన సిద్ధాంతాలను అమలు చేయడం అన్నది పైకి కనిపిస్తున్న ముసుగు మాత్రమే. ఏడున్నర దశాబ్దాల స్వాతంత్ర్య కాలంలో మన నాయకులంతా సమాజాన్ని విచ్ఛిన్నం చేసే దిశగా కులాల కుంపట్లు రగిలిస్తున్నారు.ఇప్పుడు రాజకీయ పార్టీలకు, నాయకులకు ఆయన పేరును జపించడం నిత్యకృత్యం కావడం వెనక ఓటుబ్యాంక్ రాజకీయం తప్ప మరోటి లేదు. చెట్టు పేరు చెప్పి కాయలు అమ్ముకున్న చందాన అంబేద్కర్ పేరు చెప్పుకుని అణగారిన వర్గాలను బుట్టలో వేసుకోవడం అన్న కళలో మన నాయకులు ఆరితేరారు. ఆయనకు భారీ విగ్రహాలు పెట్టి దండలు వేసి చేతులు దులుపు కుంటున్నారు. ఆయన ఆశయాలను తుంగలో తొక్కామన్న భావన రాకుండా నిత్యం అంబేద్కర్ జపం చేస్తున్నారు.



# మేడే స్ఫూర్తితో మోడీని గద్దె దింపుదాం.

**- ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వై. ఓమయ్య.**

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, ఏప్రిల్ 13:**

మేడే స్ఫూర్తితో మోడీని గద్దె దింపుదాం అని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వై. ఓమయ్య అన్నారు. ఏఐటీయూసీ జిల్లా కార్యాలయంలో శనివారం ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే కు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు.
ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వై .ఓమయ్య మాట్లాడుతూ, కార్మిక హక్కులకై పోరాడి సాధించిన 138వ మే డే ను ఏఐటీయూసీ అనుబంధ సంఘాల కార్మిక వర్గం జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. భారతదేశంలో 104 సంవత్సరాలుగా కార్మిక వర్గం పోరాడి సాధించిన చట్టాలను మోడీ ప్రభుత్వం రద్దు చేసిందని, ఈ దేశ నిరుద్యోగులకు సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని మాట తప్పారని, ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేయడంతో పాటు అంబానీ, ఆదాని లాంటి వ్యాపార సంస్థలకు చేయూతనిస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను మూసివేస్తున్నారని, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ విధానాన్ని రద్దు చేయకుండా, కనీస వేతనాల చట్టాన్ని పునరుద్ధరించకుండా, నిత్యవసర వస్తువుల ధరలు పెంచుతూ, పెట్రోల్ డీజిల్ ధరలు పెంచుతూ ప్రజలపై మోయలేని భారాన్ని మోపుతున్నారని అన్నారు. అసంఘటిత రంగంలో పనిచేస్తున్న 50 కోట్ల మంది కార్మికులకు సమగ్రమైన సంక్షేమ చట్టాన్ని తీసుకురావడంలో విఫలమయ్యారని, ప్రజలు కార్మికులు సమస్యలపై దృష్టి మళ్లించడానికి మతం పేరుతో, రాముడి పేరుతో ప్రజల ఆలోచనలు తప్పుదారి పట్టిస్తున్నారని, ప్రజల సంపదను పెట్టుబడిదారులకు ధారాధర్మం చేస్తున్న మోడీని ఇంటికి పంపితే తప్ప భారతదేశం బాగుపడే పరిస్థితి లేదని అన్నారు. మేడే స్ఫూర్తితో ఈ దేశ కార్మిక వర్గం మోడీని ఓడించాలని అన్నారు.
ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు పి నర్సింగరావు, నాయకులు హనుమాన్లు, అనిల్, దేవేందర్, చక్రపాణి, సాయిలు, భాగ్యలక్ష్మి, కవిత తదితరులు పాల్గొన్నారు.

# ఓట్ల కోసం అంబేడ్కర్ జపం !



దళిత జనోద్దరణలో అన్ని పార్టీలది ఒకటే విధానంగా ఉంది. నేటికీ దళితుల అభివృద్ధికి పక్కా ప్రణాళికలు లేవు. వారిని ఓటుబ్యాంక్‌గా చూస్తున్నారు తప్ప తమలో ఒకరిగా చూడడం లేదు. దీనికితోడు దళితుల్లో ఉపకులాల ద్వారా వారి ఐక్యతను దెబ్బతీస్తున్నారు. అలాగే మాల, మాదిగ అంటూ దళితులే రోడ్డెక్కేలా చేస్తున్నారు. దీని ఆధారంగా ఓట్లు కొల్లగొట్టే ప్రయత్నాల్లో ఉన్న ఆయా పార్టీల పన్నాగాలను దళితులు గుర్తించడం లేదు. ఏటా అంబేడ్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించి ఆయన విగ్రహాలకు దండలేయడం...కొత్తగా విగ్రహాలు పెట్టడం వరకే ప్రభుత్వాలు బాధ్యత వహిస్తున్నాయి. భారీ విగ్రహాలను పెట్టి దళితజనోద్దరణ అంటూ కాలం గడిపేస్తున్నారు. నేతలు కూడా అంబేడ్కర్ విగ్రహాలను పెట్టాలన్న డిమాండ్ తీసుకుని వచ్చి వారిని తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు సాగిస్తున్నారు. ఈ రకంగా వారిని ఎప్పటికప్పుడు మోసం చేస్తున్నారు. స్వాతంత్ర్యానంతరం దళితులను ఓటు బ్యాంకుగా వాడుకుం టున్నారే తప్ప వారిని తోటి మానవులుగా రాజకీయ నాయకులు భావించడం లేదు. వారికి సమాజంలో గౌరవం దక్కేలా అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం లేదు. గ్రామాల్లో ప్రజలమధ్య వైషమ్యాలు లేకున్నా నాయకుల ఆలోచనలో అవి ఉన్నాయనడానికి మన నాయకుల తీరే నిదర్శనం. అంబేడ్కర్ ఆశయాలను పాటించడం.. ఆయన ప్రవచించిన సిద్ధాంతాలను అమలు చేయడం అన్నది పైకి కనిపిస్తున్న ముసుగు మాత్రమే. ఏడున్నర దశాబ్దాల స్వాతంత్ర్య కాలంలో మన నాయకులంతా సమాజాన్ని విచ్ఛిన్నం చేసే దిశగా కులాల కుంపట్లు రగిలిస్తున్నారు. ఇప్పుడు రాజకీయ పార్టీలకు, నాయకులకు ఆయన పేరును జపించడం నిత్యకృత్యం కావడం వెనక ఓటుబ్యాంక్ రాజకీయం తప్ప మరోటి లేదు. చెట్టు పేరు చెప్పి కాయలు అమ్ముకున్న చందాన అంబేడ్కర్ పేరు చెప్పుకుని అణగారిన వర్గాలను బుట్టలో వేసుకోవడం అన్న కళలో మన నాయకులు ఆరితేరారు. ఆయనకు భారీ విగ్రహాలు పెట్టి దండలు వేసి చేతులు దులుపు కుంటున్నారు. ఆయన ఆశయాలను తుంగలో తొక్కామన్న భావన రాకుండా నిత్యం అంబేడ్కర్ జపం చేస్తున్నారు. ఎంతో జాగ్రత్తగా అన్ని రాజకీయ పార్టీలు అణగారిన వర్గాల ఓట్లకోసం అంబేడ్కర్ పేరును వాడుకుంటున్నారు. ప్రతి ఎన్నికల్లో అది బాగా కనిపిస్తోంది. ప్రధాని మోడీ అయితే అంబేడ్కర్ పేరు ఉచ్చరించకుండా ఉండలేకపోతున్నారు. ఆయనకు మేమిచ్చిన గౌరవం మరెవరూ ఇవ్వలేదంటున్నారు. కానీ ఈనాడు నిత్యం అంబేడ్కర్ జపం చేస్తున్న వారంతా ఉన్నత కులాలు వారే. వారు ఏనాడు దళితులను ఉన్నతికి తీసకుని వచ్చేందుకు ప్రయత్నించడం లేదు. రాష్ట్రపతిని చేయడం దళిత ఉద్దరణ అనుకుంటారు. పాలనా పగ్గాలు వారి చేతుల్లో లేకుండా ఉత్సవ విగ్రహాలుగానే వారిని చూస్తున్నారు. దేశంలో పరిస్థితులు చూస్తుంటే అంబేడ్కర్, పూలేలు ఎదుర్కొన్న వర్ణవివక్ష, కులవివక్ష జాడ్యాలు ఇంకా సమిసి పోయాయని చెప్పగలమా ? అంటే చెప్పలేం. ఇంతగా విద్య అందుబాటులోకి వచ్చినా ఇంకా వారు అణగారిన వర్గాలు గానే మిగిలిపోతున్నారు. ఒకటి రెండు పదవులు వారి మొహాన పడేసి దళితజన ఉద్దరణ జరిగిందన్న ప్రచారం చేసుకుంటే మనల్ని మనం మోసం చేసుకోవడమే అవుతుంది. దళితబంధు, పెన్షన్లు వంటివి ఇచ్చి ఆహా..ఓహో అంటూ కాలం గడుపుతున్నారు. దళిత ఉద్దరణ గురించి గొప్పగా చెప్పుకునే కాంగ్రెస్ జగ్జీవన్ రామ్‌కు ప్రధాని అయ్యే ఛాన్స్ వచ్చినా అడ్డుకున్న చరిత్రను మరచిపోలేం.. అందుకే దళితనేతను పాలనకు దగ్గరగా చేసిన చరిత్రను చూడడం లేదు. దళితులను సిఎం చేస్తానన్న కెసిఆర్ సైతం వారిని ఓటుబ్యాంక్ కోసం మభ్యపెట్టారు. తొలి దళిత ముఖ్యమంత్రి అంటూ ఊదరగొట్టి తెలంగాణ సమాజాన్ని మోసం చేసి, పదేళ్ల పాటు ఆయనే సిఎంగా కొనసాగారు. దళితబంధు పేరుతో అక్రమాలకు తెరతీసారు.
నిజంగానే మనం అంబేడ్కర్ మహాను భావుడి ఆశయాలను అమలు చేసేందుకు ప్రయత్నిస్తున్నామా లేదా అన్నది నేతలతో పాటు దళితులు కూడా ఆలోచన చేయాలి. ఎన్ని దళిత వాడలను పురుద్దరించారో.. ఎందరికి చదువు, ఉద్యోగాలు కల్పించారో ఆత్మవిమర్శ చేసుకోవాలి. అంబేడ్కర్ ఆశించిన ఆశయాలను ముందుకు తీసుకుని వెళ్లడంలో రాజకీయ పార్టీలు చేస్తున్న మోసాలు గుర్తించాలి. దళితులంతా ఒక్కటే అన్న పట్టుదలతో సాగితే రాజకీయాల్లో పట్టు సాధించగలమని దళితులు గుర్తించాలి. అంతరాలు లేని సమాజం నిర్మించేందుకు ప్రయత్నించిన దాఖలాలు లేవు. రాజకీయ నాయకులే కులాల కుంపట్లు సృష్టించి దేశంలో అసమనాతలను పెంచి పోషిస్తున్నారు. దీంతో కులవ్యవస్థ మరింత బలంగా వేళ్లానుకుని సమాజాన్ని అతలాకుతలం చేస్తోంది. రాజకీయ నాయకులు ఎలాగూ మంచి చేయరు. కనీసం ప్రజలుగా మనమంతా ఆ మహనీయుడికి నివాళి అర్పించేందుకు ఆయన చూపిన మార్గంలో నడిచే ప్రయత్నం చేయాలి. అంటరాని కులాలు ఆర్థికంగా బలపడనిదే, రాజకీయాధికారం పొందనిదే వారి సమస్యకు సమగ్రమైన పరిష్కారం దొరకదని అంబేడ్కర్ ఆనాడే ప్రకటించారు. వారికి రాజ్యాధికారం వస్తే తప్ప ఈ అంటరానితనం, చిన్నచూపు చూడడం వేరుగా చూడడం వంటి సమస్యలు సమిసిపోతాయని భావించాడు. భారత జాతీయ కాంగ్రెస్ నడిపే జాతీయోద్యమంలో అంటరానితన నిర్మూలన కోసం గాంధీ కృషి చేస్తూ ఉంటే ఆ కృషికి కాంగ్రెస్ సభ్యులనుండి పూర్తిస్థాయిలో మద్దతు లభించనేలేదు. గాంధీజి వర్ణ వ్యవస్థను భారత సమాజం ప్రత్యేక లక్షణమని, ఎవరి కుల వృత్తిని వారు అనుసరించడం వల్ల ఎటువంటి పోటీలేని ఆర్థిక వ్యవస్థ భారత సమాజంలో ఉన్నదని సమర్థించాడు. ఆనాడే అంబేడ్కర్‌ను ప్రధాని చేయాలన్న ఆలోచనకూడా గాంధీజీకి రాలేదు. ఇప్పటికైనా దళితులు ఐక్యత ప్రదర్శించాలి.
అంబేడ్కర్ పేరుతో చేసే రాజకీయాలను దునుమాడాలి. ఎన్నికల్లో ఐక్యత చాటాలి.

# అగ్ని ప్రమాదాల పై ముందు జాగ్రత్తలు అవసరం.

**- కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు.**



**వేగుచుక్క న్యూస్,నిజామాబాద్, ఏప్రిల్ 13 :**

అగ్ని ప్రమాదాల నివారణకు అప్రమత్తతో కూడిన ముందు జాగ్రత్తలు పాటించాల్సిన అవసరం ఎంతైనా ఉందని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు హితవు పలికారు.
అగ్ని ప్రమాదాలు నివారణకు ప్రతి ఒక్కరు తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అగ్నిమాపక వారోత్సవాలను పురస్కరించుకుని అగ్నిమాపక సేవల శాఖ ఆధ్వర్యంలో ముద్రించిన కరపత్రాలను, గోడప్రతులను కలెక్టర్ శనివారం
సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని తన క్యాంప్ ఆఫీసులో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విపత్తులు గోదాములలో, షాపింగ్ మాల్ లో ప్రమాదాలు జరగకుండా యజమానులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈనెల 14 నుంచి 20వ తేదీ వరకు వారం రోజులపాటు అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహిస్తారని తెలిపారు. అగ్ని ప్రమాదాలు జరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తలను అగ్నిమాపక శాఖ అధికారులు ప్రజలకు అవగాహన కల్పిస్తారని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా అగ్నిమాపక కేంద్రం అధికారి మురళీ మనోహర్ రెడ్డి, ఏడీఎఫ్ఓ భీమ్ ప్రణబ్, నర్సింగ్ రావు, సిబ్బంది పాల్గొన్నారు.

# అమరావతే మన రాజధాని

గుంటూరు: ఎప్పటికీ అమరావతే రాజధాని అని, కూటమి ప్రభుత్వం ఏర్పడగానే అమరావతిని నిర్మించి తీరుతామని తెదేపా అధినేత చంద్రబాబు స్పష్టం చేశారు. అమరావతిని హైదరాబాద్ ను మించి అభివృద్ధి చేసేలా ప్రణాళికలు చేస్తే జగన్ తుంచారని అన్నారు. 2019 ఎన్నికల్లో ప్రజలు తిక్కలోడికి ఓటేస్తే ఏపీకి రాజధాని లేకుండా చేశారని తెదేపా అధినేత చంద్రబాబు ధ్వజమెత్తారు. గుంటూరు జిల్లా తాడికొండలో నిర్వహించిన ప్రజాగళం సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. వెయ్యి మంది జగన్‌లు వచ్చినా అమరావతిని అంగుళం కూడా కదల్చలేరన్నారు. అమరావతి రైతులు, మహిళల పోరాటం చరిత్రలో నిలిచిపోతుందని కొనియాడారు. అమరావతి కోసం 29వేల మంది రైతులు 35వేల ఎకరాలు ఇచ్చారు. రాజధానికి కేంద్రం కూడా సహకరించింది. అమరావతిని కూడా హైదరాబాద్‌లా మారుద్దామని ప్రణాళికలు వేశాం. విజయవాడ, గుంటూరుతో కలిపి ఆదర్శ రాజధాని చేయాలనుకున్నాం. ప్రపంచదేశాలన్నీ అమరావతి వైపు చూడాలని ఆలోచించా. సంపద సృష్టించే కేంద్రంగా తయారు చేయాలనుకున్నా. జగన్ వచ్చాక రాజధాని లేని రాష్ట్రంగా ఏపీని మార్చేశారని మండిపడ్డారు. ఉపాధి కోసం యువత పక్క రాష్ట్రాలకు వెళ్తున్నారు. రాజధాని అంటే పెద్దపెద్ద భవనాలు కాదు.. ఆంధ్రుల ఆత్మగౌరవం, ఆత్మ విశ్వాసం అన్నారు. అమరావతితో మూడు ముక్కలాట ఆడుతూ తమాషాలు చేస్తున్నారు. అమరావతిని ఎవరూ కూడా ఇక్కడి నుంచి కదల్చలేరు. అసాధ్యాన్ని.. సుసాధ్యం చేయడమే తెలుగుదేశం పార్టీ సత్తా. మన రాజధాని అమరావతే. విశాఖపట్నం, కర్నూలును అభివృద్ధి చేస్తాం. గోదావరి జిల్లాలు గర్జిస్తున్నాయి.. ఆ జిల్లాల్లో వైకాపాకు ఒక్క సీటు కూడా వచ్చే పరిస్థితి లేదు. ఎన్నికల ఫలితాలు వచ్చిన రోజు అమరావతి ప్రజల సంబరాలతో పాటు.. జగనాసుర వధ కూడా జరుగుతుంది. జగన్ పోవాలి.. ప్రజలు గెలవాలని అన్నారు. వైకాపా ఐదేళ్ల పాలనలో రాష్ట్రం 30ఏళ్లు వెనక్కి వెళ్లింది. ఆ పార్టీ నేతలకు కమిషన్లు ఇవ్వలేక రాష్ట్రం నుంచి పరిశ్రమలు పారిపోయాయి. జాబ్ క్యాలెండర్, మెగా డీఎస్సీ అని నిరుద్యోగులను మోసం చేశారు. సీపీఎస్ రద్దు చేస్తామన్నారు.. చేశారా?ఉద్యోగులకు పీఆర్సీ, డీఏలు ఇవ్వలేదు. బడికి రంగులు వేస్తే విద్యా వ్యవస్థ మారిపోతుందా? రూ.కోట్లు ఖర్చు పెట్టినా జగన్ సభలకు జనం రావడం లేదు. ఏ ముఖ్యమంత్రి అయినా మంచి పనితో పాలన ప్రారంభిస్తారు. కానీ, రూ. 10కోట్లతో కట్టిన ప్రజావేదిక కూల్చివేసి దుర్మార్గ పాలనకు తెరతీసారు. రాష్ట్రం బాగుపడాలంటే జగన్ దిగిపోవాలి. రాష్ట్ర ప్రజలకు వైకాపాపై కక్ష తీర్చుకునే అవకాశం వచ్చింది. నేను సీఎంగా ఉంటే పోలవరం ఈ పాటికి పూర్తయ్యేది.



# అంబేడ్కర్‌ను ప్రధానిగా అంగీకరించని గాంధీ

## నెహ్రూ ప్రభావంతో దూరం పెట్టిన మహాత్ముడు

**ముంబై:** దేశంలో అంబేడ్కర్ ఎదుర్కొన్న వర్ణవివక్ష అంతాఇంతా కాదు. ఆయన జీవితమే అనుభవ పాఠంగా మారింది. స్వాతంత్ర్యానంతరం అంబేడ్కర్‌ను ప్రధానిని చేసివుంటే దేశ పరిస్థితి మరోటా ఉండేది. గాంధీ సైతం ఈ విషయంలో అంబేడ్కర్‌ను పక్కన పెట్టారనే చెప్పాలి. నెహ్రూ ప్రభావంతో ఆయన సుభాస్ చంద్రబోస్‌ను, స్వాతంత్ర్యానంతరం అంబేడ్కర్‌ను పక్కన పెట్టారు.
1927లో అంబేద్కర్ 'బహిష్కృత భారతి' అనే మరాఠి పక్ష పత్రిక ప్రారంభించాడు. ఆ పత్రికలో ఒక వ్యాసం వ్రాస్తూ అంబేద్కర్ ఇలా అన్నాడు. బాలగంగాధర్ తిలక్ గనుక అంటరానివాడుగ పుట్టివుంటే 'స్వరాజ్యం నా జన్మ హక్కు'అని ఉండేవాడు కాదంటాడు. అస్పృశ్యతా నివారణెళి నా ధ్యేయం, నా జన్మ హక్కు' అని ప్రకటించి ఉండేవాడని వ్రాశాడు. అంటే ఆనాడు అంబేద్కర్ కులతత్వవాదుల బాధను ఎంతగా అనుభవించాడో దీన్ని బట్టి తెలుసుకోవచ్చు. అయితే అంటరాని వారుగా చూడబడుతున్న కులాల వారు తమ ఆత్మగౌరవాన్ని త్యాగం చేస్తూ సమాజ బాగు కోసం తాము చేసే వృత్తులను చేస్తున్నారని అటువంటి వారిని ఇతర వర్ణాల వారందరూ గౌరవించాలని పేర్కొన్నారు. ఇలా కుల, అంటరానితన సమస్యకు గాంధీ సామాజిక,సాంస్కృతిక పరిష్కారం చూపగా అంబేద్కర్ ఈ విషయంలో గాంధీతో విభేదించాడు. ఎందుకంటే దాని పర్యవసానాలు ఎలా ఉన్నాయో ఈనాడు చూస్తున్నాం. దీనిని ఆనాడే అంబేడ్కర్ మహాశయుడు ఊహించి ఉంటాడు. అందుకే ఆనాడే గాందీతో అంబేడ్కర్ విభేదించాడు. నిజానికి ఆనాడే గాంధీ చిత్తశుద్ధితో ప్రయత్నం చేసివుంటే ఇవాళ సమాజం ఇంకెంతో ముందుకు..అంటే అంబేడ్కర్ ఆశించిన విధంగా పోయి వుండేది. గాంధీజీతో అనేక విషయాలలో విభేదించినా తాను మతం మారదలచు కున్నప్పుడు మాత్రం దేశానికి చాలా తక్కువ ప్రమాదకరం అయిన దానినే ఎన్నుకుంటానని ప్రకటించాడు. బౌద్ధం భారతీయ సంస్కృతిలో భాగమని, ఈ దేశ చరిత్ర సంస్కృతులు, తన మార్పిడివల్ల దెబ్బతినకుండా చూచానన్నాడు. హిందువుగా పుట్టిన అంబేద్కర్ హిందువుగా మరణించలేదు. నిరంతర కృషితో సాగిన ఆయన జీవితం ఉద్యమాలకు ఊపిరిపోసింది. నిజానికి ఆయన అనుభవించిన కులవివక్ష కారణంగానే పట్టుదలతో సమాజంలో ముందుకు రాగలిగాడు. ఆయన అనుసరించిన లేదా ప్రవచించిన మార్గం సాకారం కావాలంటే దళితుల కు అధికారం దక్కాలి. వారు ధైర్యంగా పాలకులుగా నిలబడగలగాలి. అగ్రవర్ణాల పెత్తనంలో వారు మగ్గినంత కాలం ఈ దేశంలో కులవ్యవస్థ పోదు. కులరహిత సమాజం కోసం గట్టిగా పోరాడాలి. భారత సమాజంలో ఇంకా కులవ్యవస్థను ప్రోత్సహించే చర్యలకు మంగళం పాడాలి. అప్పుడే ఆర్థిక అసమానతలు లేని భారత్ ఉద్భవిస్తుంది. అదే అంబేడ్కర్‌కు మనమిచ్చే నివాళి అవుతుంది.

# దళితులంటే అప్పట్లో ఛీత్కారమే

**ముంబై**: 1927లోనే మహాద్‌లో దళిత జాతుల మహాసభ జరిగింది. మహారాష్ట్ర గుజరాత్‌ల నుండి కొన్ని వేలమంది వచ్చారు. మహాద్ చెరువులోని నీటిని త్రాగేందుకు వీలు లేని కాలమది. అంటరానివారికి ఆ చెరువులో ప్రవేశం లేదు. అంబేద్కర్ నాయకత్వంలో వేలాదిమంది చెరువు నీరు స్వీకరించారు. ఈ సంఘటన మహారాష్ట్రంలో సంచలనం కలిగించింది. 1927లో ఛత్రపతి శివాజీ త్రిశతి జయంతి ఉత్సవాలు మహారాష్ట్ర అంతటా గొప్పగా జరిగాయి. కొలాబాలోని ఉత్సవ సంఘాధ్యక్షుడుగా ఉన్న బ్రాహ్మణుడైన పలాయ శాస్త్రి అంబేద్కర్‌ను సాదరంగా ఆహ్వానించాడు. ఆ ఉత్సవాలలో అంబేద్కర్ ప్రసంగిస్తూ పీష్వాల సామ్రాజ్య పతనానికి ముఖ్యకారణం అస్పృశ్యతను పాటించడమే అన్నాడు. ఈ ఒక్క మాట చూస్తే ఆనాడు అస్పృశ్యత ఎంత విశృంఖలంగా ఉందో చెప్పవచ్చు. బాల్యంలో అంబేద్కర్ ఎదుర్కొన్న అంటరానితన సమస్య అంతా ఇంతా కాదు. ఆనాడు మెహర్లను అస్పృశ్యులుగా పరిగణించిన కాలమది. వేసవిసెలవుల్లో మామగారున్న గోరెగావ్‌కు భీమ్‌రావ్, అన్న, మేనల్లుళ్ళతో పాటు వెళ్ళాడు. అనుకున్నట్లు, మామ స్టేషన్‌కు రాలేకపోయారు. స్టేషన్ నుండి, గ్రామానికి వెళ్ళటానికి బండిని కుదుర్చుకున్నాడు. కొంత దూరం వెళ్లిన తర్వాత బండివాడికి, వీళ్ళు మెహర్ కులస్థులని తెలిసింది. అందరినీ బండి నుండి దిగమన్నాడు. ఎండాకాలం. పిల్లలు ఆ బండివాణ్ణి బతిమాలుకొన్నారు. రెండింతలు బాడుగ ఇస్తామన్నారు. భీమ్‌రావ్ అన్న బండి తోలేటట్లు, బండివాడు నడచి వచ్చేటట్లు మాట్లాడుకున్నారు. ఆకలి దప్పులతో అలమటిస్తూ అర్ధరాత్రికి గోరేగావ్ చేరారు పిల్లలు. వీధికుళాయి నీరు తాగుతూ వున్న భీమ్‌రావ్‌ను కొట్టి మంచినీరు త్రాగకుండా గెంటివేశారు. కులంపేర భీమ్‌రావ్‌ను అవమానాలకు గురిచేశారు. 16వ ఏటనే పెద్దలు అంబేద్కర్‌కు పెళ్ళి చేశారు. అంబేద్కర్ తన 56 ఏట సారస్వత బ్రాహ్మణ కుటుంబా నికి చెందిన కుమారి శారదా కబీర్ ను పెళ్ళి చేసుకున్నాడు. మొదటి భార్య 1935లో మరణించింది. 1956 అక్టోబరు 14న నాగ్‌పూర్‌లో అంబేద్కర్ బౌద్ధమతాన్ని స్వీకరించాడు. రామ్‌జీ సతారా వదలి పిల్లల చదువు కోసం బొంబాయి చేరాడు. భీమ్‌రావ్ ఎల్ఫిన్‌స్టన్ హైస్కూల్‌లో చేరి మెట్రిక్యులేషన్ పాసయ్యాడు. సంస్కృతం చదువుకోవాలని ఆశించాడు. కులం అడ్డు వచ్చింది. ఇష్టంలేకున్నా పర్షియన్ భాష చదివాడు. బరోడా మహారాజు శాయాజీరావ్ గైక్వాడ్ ఇచ్చిన 25 రూపాయల విద్యార్థి వేతనంతో 1912లో బి.ఏ. పరీక్షల్లో నెగ్గాడు. పట్టభద్రుడైన వెంటనే బరోడా సంస్థానంలో ఉద్యోగం లభించింది. కాని పై చదువులు చదవాలన్న పట్టుదలవల్ల ఉద్యోగంలో చేరలేదు. మహారాజుకు తన కోరికను తెలిపాడు. విదేశంలో చదువు పూర్తిచేసిన తరువాత బరోడా సంస్థానంలో పదేళ్లు పనిచేసే షరతుపై 1913లో రాజాగారి ఆర్థిక సహాయం అందుకొని కొలంబియా విశ్వవిద్యాలయం చేరాడు. 1915లో ఎం.ఏ. 1916లో పి.హెచ్.డి. డిగ్రీలను సంపాదించాడు. ఆనాటి సిద్ధాంత వ్యాసమే పదేళ్ల తర్వాత 'ది ఎవల్యూషన్ ఆఫ్ ప్రొవిన్షియల్ ఫైనాన్సస్ ఇన్ ఇండియా' అను పేరుతో ప్రచురించబడింది. 1917 లో డాక్టర్ అంబేద్కర్‌గా స్వదేశం వచ్చాడు. అప్పటికాతని వయస్సు 27 ఏళ్లు. అస్పృశ్యుడొకడు అంతగొప్ప పేరు సంపాదించుకోవటం ఆనాటి అగ్రవర్ణాలవారికి ఆశ్చర్యం కల్గించింది. ఒప్పందం మేరకు మహారాజాగారి మిలిటరీ కార్యదర్శి అయ్యాడు. కాని ఆఫీసులో నౌకర్లు కాగితాలు ఆయన బల్లపై ఎత్తివేసేవారు! కొల్హాపూర్ మహారాజు సాహూ మహరాజ్ అస్పృశ్యతా నివారణకెంతో కృషి చేస్తుండేవాడు. మహారాజా సహాయంతో అంబేద్కర్ 'మూక నాయక్' అనే పక్షపత్రిక సంపాదకత్వం వహించాడు. సాహు మహారాజు ఆర్థిక సహాయంచేసి అంబేద్కర్ ని పై చదువులకి విదేశాలకు పంపించిండు. 32 సంవత్సరాల వయసులో డా.అంబేద్కర్, బార్-ఎట్-లా, కొలంబియా విశ్వవిద్యాలయం నుండి పి.హెచ్.డి. లండన్ విశ్వవిద్యాలయం నుండి డి.ఎస్.సి పట్టాలను పొందాడు. కాని ఆఫీసు జవానులు కూడా ఈయనను అస్పృశ్యుడుగా చూచారు. ఆ తరవాత జరిగిన పరిణమాలు అంబేడ్కర్‌ను గొప్ప నేతగా అంతా గౌరవించారు.

# దళిత జనోద్దరణకు రామానుజుల శ్రీకారం

హైదరాబాద్: ఇటీవల హైదరాబాద్ ముచ్చింతల్‌లో సమతామూర్తి రామానుజల విగ్రహావిష్కరణతో ఆయన గొప్పతనమేంటో ప్రపంచానికి తెలిసే అవకాశం వచ్చింది. నిజానికి తమిళనాట అప్పట్లో కులాచారాలు బలంగా ఉండేవి. ఆ కాలంలోనే దళితజనోద్దరణకు రామానుజులు విశేషంగా కృషి చేశారు. చాపకూడు సహా దళితులను ఆళ్వారులుగా స్వీకరించి వారికి మంత్రోపదేశం ఇచ్చారు. అలా చేరిన వారిలో అగ్రగణ్యులు దళితులే. ఇలా రామానుజా చార్యుల వారు ఆనాడే సంఘసంస్కరణలకు శ్రీకారం చుట్టారు. ఎప్పుడూ విభిన్నంగా ఆలోచించే ఆయన ఓ రకంగా సంస్కరణ వాది. ఆనాడే అస్పృశ్యతను వ్యతిరేకించారు. ఆయన నిర్మించిన ఆచార్య పరంపరలో దళితులుకూడా ఉన్నారు. చాపకూడు అంటే సహపంక్తి భోజనాన్ని ఆనాడే ఏర్పాటు చేసి ఆచరించి చూపారు. నేర్చుకోవాలన్న తపన ఉన్నవారు ఎవరైనా కులాలకు అతీతంగా ఆహ్వానించారు. అలా వచ్చిన వారు ఎందరో ఆయన శిష్యగణంగా ఉండిపోయారు. ఆకాలంలో ఆడవారికి, బ్రాహ్మణేతరులకి ఉపదేశం అనేదే లేదు. విలువైన మంత్రాలను ఇతరకుల ఉపదేశించకుండా ఉంటే, విలువైనవి మన వద్ద ఉండి కూడా నష్టం ఎందుకు పొందాలి అని రామానుజాచార్యుల వారు ఆనాడే ఆలోచన చేశారు. రుచి ఉన్న వారికి, మేము కూడా బాగుపడతాం, నాకూ తెల్సుకోవాలని ఉంది అనే వారందరికీ అందించాలి అని ఆచార్య పరంపర ఏర్పాటు చేసారు. అలా ఆయన సంస్కరణలకు శ్రీకరాం చుట్టారు. తనవరకు తీసుకుంటే సుమారు 40 సంవత్సరాలు దాటి, సన్యాసాశ్రమాన్ని స్వీకరించిన జ్ఞాని అయి ఉన్నప్పటికీ చరమ శ్లోకలో ఉన్న గంభీరమైన తాత్పర్యాన్ని తెలుసుకోవడానికి 300 మైళ్ల దూరంలో ఉన్న ఆచార్యుడి వద్దకి నడిచి 18 సార్లు వెళ్తే కానీ అవకాశం లభించలేదు. నాలాంటికే అంత కష్టంగా లభిస్తే సామాన్యులకు మంత్ర ఉపదేశం జరిగే ప్రశ్నే రాదు. అందుకే రామానుజాచార్యుల వారు ఇంత కష్టంగా ఉన్నా మనకే లభించకపోతే మనకు జరిగే నష్టం ఏంతో కదా అని ఆలోచన చేశారు.







# "నలంద"లో ఘనంగా "గ్రాడ్యుయేషన్ డే"



## ప్రీ స్కూల్ విద్యార్థుల కోసం కిడ్స్ ప్లే జోన్ ప్రారంభం.

## పాల్గొన్న యాజమాన్యం ప్రసాద్, సాగర్.

**వేగుచుక్క న్యూస్, ఆర్మూర్, ఏప్రిల్ 13:**

పట్టణంలోని మామిడిపల్లిలో గల నలంద ప్రీ స్కూల్ లో గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ప్రీ స్కూల్ స్థాయి విద్య పూర్తిచేసుకుని ఒలంపియాడ్ స్కూల్ లోకి అడుగుపెడుతున్న సందర్భంగా కాన్వకేషన్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభమైన కార్యక్రమం, విద్యార్థిని, విద్యార్థులకు, వారి తల్లిదండ్రుల సమక్షంలో యాజమాన్యం మెమొంటోస్, సర్టిఫికెట్స్ అందించారు. అనంతరం ప్రీ స్కూల్ విద్యార్థుల కొరకు కిడ్స్ ప్లే జోన్ ను మున్సిపల్ కౌన్సిలర్ రవి గౌడ్, కాశీ రాం చేతుల మీదుగా తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్యం సమక్షంలో ప్రారంభించారు. ఈ విద్యా సంవత్సరం ఎస్ఏ – II పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన ప్రీస్కూల్ విద్యార్థులకు మెమొంటోస్ సర్టిఫికెట్స్ అందించారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న ప్రీ స్కూల్ టీచర్స్ ని యాజమాన్యం శాలువాతో సన్మానించారు. రాబోయే విద్యా సంవత్సరానికి సంబంధించిన ప్రీ స్కూల్ విద్యార్థుల పుస్తకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం ప్రసాద్ , సాగర్ మాట్లాడుతూ, సాధారణంగా కాన్వకేషన్ డే అనేది మనం ఏదైనా డిగ్రీ పట్టా అందుకున్నప్పుడు నిర్వహించుకునే కార్యక్రమం లాంటిదని, తమ పాఠశాలలో ఈ కాన్వకేషన్ డే ప్రీ స్కూల్ స్థాయిలోనే నిర్వహించి విద్యార్థులు ఇప్పటి నుండే మన జీవితంలో ఉన్న ఆశయాలను ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి ఈ కార్యక్రమం స్ఫూర్తిగా నిలుస్తుందని తెలిపారు. విద్యార్థులకు చదివే కాకుండా మానసిక ఉల్లాసానికి ఆటలు కూడా అవసరం కాబట్టి కిడ్స్ ప్లే జోన్ ను ఏర్పాటు చేశామని తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరం నుండి పిల్లలకు ఆటల కొరకు ఒక పీరియడ్ ను కేటాయిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం ప్రసాద్, సాగర్ తో పాటు ప్రీస్కూల్ ఉపాధ్యాయినిలు అరుంధతి, శ్రావణి, ఫాతిమా, అర్షియా, మమత, శృతి, విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.























# విప్లవం పుట్టినరోజు....

## - నేడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి.

**వేగుచుక్క న్యూస్:**

?? నేడు ఒక విప్లవం పురుడుపోసుకున్న రోజు. చీకట్లు ముసిరిన బతుకుల్లో వెలుతురునింపేందరుకు ఒక చిరునవ్వుపుట్టింది. అణగారి, కుమిలి, నలిగిపోయి బానిస బతుకుల్ని, ఈడుస్తున్న బతుకులకు ఒక విముక్తి ప్రధాత పుట్టాడు. అతనిపేరే భీమ్‌రావు రాంజీ అంబేద్కర్. ప్రపంచం ప్రేమగా బాబాసాహెబ్‌అని పిలుచుకుంటుంది.

1891 ఏప్రిల్ 14 వ తేదీన రామ్‌జీ సక్పాల్, భీమాబాయి దంపతులకు పద్నాల్గవ బిడ్డగా మధ్యప్రదేశ్‌లోని రత్నగిరి జిల్లాలోని మౌ గ్రామంలో అంబేద్కర్ జన్మించాడు. తండ్రి రామ్‌జీ సక్పాల్ భక్తి ఉద్యమకారుడు. కబీర్‌అనుయాయి. అంబేద్కర్ పుట్టిన రెండేళ్లకు రామ్‌జీ సక్పాల్ సైన్యం నుండి పదవీ విరమణచేశాడు. కబీర్ అనుచరుడిగా ఆయన కూడా అన్యాయానికి వ్యతిరేకంగా ఉద్యమించాడు. 1892లో భారత సైన్యంలోకి మహర్‌లను తీసుకోవడాన్ని నిషేధించినప్పుడు మహర్లు తిరుగుబాటు చేశారు. ఆ పోరాటానికి రామ్‌జీ నాయకత్వం వహించాడు.

అంబేద్కర్ ఆరేళ్ళ వయస్సులోనే తల్లిని కోల్పోయాడు. తల్లి భీమాబాయి మరణించే నాటికి ఆమెకు పుట్టిన పద్నాలుగు మంది సంతానంలో ఐదుగురు మాత్రమే మిగిలారు. చిన్నవాడైన అంబేద్కర్‌పైన తండ్రి రామ్‌జీ ప్రభావం బలంగా ఉంది. అన్యాయాలను ఏమాత్రం సహించని తండ్రి తత్వాన్ని జీర్ణించుకొని అంబేద్కర్ ఎదిగాడు.

బుద్ధుడు, కబీర్, జ్యోతిరావ్‌పూలేలు తన గురువులని అంబేద్కర్ ప్రకటించుకున్నారు. ఏమాత్రం అనుకూలంగాలేని పరిస్థితుల్లో అంటరాని వాడిగా అనేక అవమానాలను, అవరోధాలను ఎదుర్కొంటూ ఉన్నత విద్యను అభ్యసించాడు. జీవితాన్ని, సమాజాన్ని అధ్యయనం చేశాడు. బుద్ధవిప్లవాన్ని, మార్క్సిజాన్ని సునిశితంగా, లోతుగా అధ్యయనం చేశాడు. ఈదేశంలో ఆరోగ్యకరమైన మానవసంబంధాలు నెలకొనాలనీ , ప్రజాస్వామిక సంస్కృతి ఈగడ్డమీద విలసిల్లాలని, ఈ సమాజంపై రుద్దిన కులవ్యవస్థను, మతమౌడ్యాన్ని వదిలించుకోని ఈ దేశ ప్రజలు హేతువు ఆధారంగా, శాస్త్రీయత ఆధారంగా జ్ఞానవంతులు కావాలని ఆకాంక్షించాడు.

1908 బొంబాయిలోని ఎల్ఫిన్‌స్టోన్‌లో మెట్రిక్‌లేషన్ పరీక్ష పూర్తిచేసి, అదేకాలేజీలో 1912లో డిగ్రిపూర్తిచేశాడు. కొడుకు పట్టబద్రుడు కావటం కళ్ళారా చూసి 1914లో తండ్రి మరణించాడు. అదేసంవత్సరం ఉన్నత విద్యకోసం బరోడా రాజు ఆర్థిక సహాయంతో అమెరికాలోని కోలంబియా యూనివర్సిటీకి అంబేద్కర్ వెళ్ళారు. 1916లో ఆర్థిక శాస్త్రంలో ఎం.ఎ డిగ్రికోసం ' ప్రాచీన భారత వాణిజ్యం' అనే గ్రందాన్ని రచించారు. కొలంబియా యూనివర్సిటీలో జరిగిన అంత్రోపాలజీ సెమినార్‌లో భారతదేశంలో కులాల పుట్టుక, అభివృద్ధి, పనితీరు అనే సిద్దాంత గ్రంధాన్ని ప్రవేశపెట్టారు.' నేషనల్ డివిడెంట్స్ ఆఫ్ ఇండియా ' అనే అంశంపై ఆయనచేసిన పరిశోధనకు పి.హెచ్.డి. వచ్చింది. అనంతరం అక్కడి నుండి వచ్చి 1918 లో ఆయన బొంబాయిలో సిడెన్ హెూమ్ కాళాశాలలో ఆర్ధికశాస్త్ర , వాణిజ్య శాస్త్ర ప్రొఫెసర్‌గా చేరారు. దళితుల దయనీయమైన స్థితిగురించి ఆందోళన చెందుతూ ఆయన గొంతు విప్పారు. సౌత్‌బరో ఎన్నికల సంస్కరణల కమిటి ముందు హాజరై దళిత జాతి రాజకీయ హక్కుల కోసం తనవాదనను వినిపించారు.

1920 లో మళ్ళీ ఆయన విద్యాభ్యాసం కోసం



విదేశాలకూ వెళ్ళారు. ' ది ప్రొవిన్షియన్‌డీ సెంట్రలైజేషన్ ఆఫ్ బ్రిటీష్ ఫైనాన్స్ ఇన్ ఇండియా' అన్న అంశంపై లండన్‌లోని లాస్కీ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ నుండి ఆయనకు ఎం.ఎస్.సి పట్టా వచ్చింది. ఈ పట్టా పొందిన ప్రథమ భారతీయుడు అంబేద్కర్. 1924లో బొంబాయి హైకోర్టు న్యాయవాద వృత్తిని ప్రారంభించారు.నిమ్నజాతుల అభ్యున్నతికోసం ' బహిష్కృత హితకారిణీ సభ' ను ఏర్పాటు చేసి సామాజిక కార్యకర్తగా, రాజకీయ వేత్తగా, రచయితగా, విద్యావేత్తగా ఆయన తన జీవన సమరాన్ని ప్రారంభించారు.

1926 నుండి 34 వరకూ బొంబాయి శాసనసభలో నామినేటెడ్ సభ్యుడిగా కొనసాగారు. 1930 నుండి 33 వరకూ లండన్‌లో జరిగిన రౌండ్‌టేబుల్ కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు. రెండవ రౌండ్‌టేబుల్ సమావేశంలో అస్పృశ్యులకు ప్రత్యే నియోజకవర్గాలు కావాలని డిమాండ్ చేశారు. దీనికి వ్యతిరేకంగా గాంధీ ఎరవాడజైల్లో అమరణ నిరహారదీక్షకు దిగారు. దేశవ్యాప్తంగా తీవ్రమైన వత్తిడి వచ్చిన కారణంగా 1932 సెప్టెంబర్ 24 వ తేదీన పూనా ఒప్పందంపై సంతకం చేశారు. 1936లో ఇండిపెండెంట్ లేబర్ పార్టీని స్థాపించారు. 1937 నుండి 41 వరకూ బొంబాయి శాసన సభ్యునిగా ఉన్నారు. 1939లో ' ఫెడరేషన్ వర్సెస్ ఫ్రీడమ్' అనే రచన చేశారు. 1940లో పాకిస్తాన్‌పై ఆలోచనలు అన్న గ్రంధాన్ని ప్రచురించారు. కాంగ్రెస్ పెత్తందారీతనం, జిన్నా వారితో విభేదించిన విధానాలను ఆయన ఆ గ్రంధంలో వివరించారు. దేశ విభజన తప్పదనీ, అయితే ఆ తరువాత ఎన్నో సమస్యలను ఎదుర్కొనవలసి వస్తుందని ఈయన చెప్పారు. ఈనాటికీ ఈ గ్రంధం ఎన్నో సమస్యల అధ్యయనానికి దోహదపడుతుంది. 1942 ఏప్రిల్ లో 'అఖిలభారత షెడ్యూల్డ్ కులాల సమాఖ్య ' అనే రాజకీయపార్టీని ప్రారంభించారు.1942 నుండి 46 వరకూ వైశ్రాయి కౌన్సిల్‌లో కార్మిక మంత్రిగా ఉండి నిమ్నజాతుల వారికివిద్య, ఉద్యోగ సౌకర్యాలను కల్పించారు. 1946లో మధ్యంతర ప్రభుత్వంలో రాజ్యంగ నిర్మాణ కమిటీ సభ్యునిగా ఎన్నికయ్యారు. 1947 ఆగస్టు 15 వతేదీన నెహ్రూ మంత్రి వర్గంలో నాన్ కాంగ్రెస్ సభ్యుడిగా న్యాయశాఖ మంత్రిత్వాన్ని స్వీకరించారు. ఆగస్టు 29 వ తేదీన భారత రాజ్యాంగ రచనా సంఘం అధ్యక్షునిగా ఎన్నికై రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజుల్లో ఆయనొక్కరే రాజ్యంగ రచన పూర్తిచేశారు." స్టేట్ అండ్ మైనారిటీస్" ప్రచురించారు. ఆయన రాసిన అసలు రాజ్యంగం ఇదే.

### జర్నలిస్‌గా అంబేద్కర్

ఇటు పత్రికా స్వాతంత్ర్యం కోసం డాక్టర్ అంబేద్కర్ ఎంతగానో కృషిచేశారు. దాన్నొక ప్రాధమిక హక్కుగా రాజ్యాంగంలోని 19(1) ఆర్టికల్‌లో పొందుపర్చారు. తద్వారా ఈనాటి జర్నలిస్టుల స్వేచ్ఛా స్వతంత్రాలకు జీవంపోశాడు. పత్రికారంగంలోకి అడుగుపెట్టిన అంబేద్కర్ 1920 జనవరి 31 వతేదీన మూక్‌నాయక్ పత్రికను ప్రారంభించారు. మూక్‌నాయక్, బహిష్కృత భారత్, జనత పత్రికల ద్వారా అసలు పాత్రికేయ రంగం ఏ విధంగా ఉండాలో ఆచరించి చూపారు. అంబేద్కర్ సామాజిక విప్లవ జర్నలిజాన్ని భారతదేశంలో వ్యవస్థీకరించాడు. పాత్రికేయులంటే అక్షర గుమాస్తాలు కాదనీ, పాత్రికేయులంటే దేనికీ భయపడకుండా నిజాన్ని నిజంలాగా రాసేవారనీ ఆయన ఆచరించి చూపించారు. ముఖ్యంగా మహారాష్ట్రలో చిన్న పత్రిక ఉద్యమం ఒక బలమైన ధోరణిగా నడవడానికి అంబేద్కర్ ప్రభావమే కారణం. అంబేద్కర్ స్పూర్తితో నడిచిన దళిత పాంథర్స్ ఉద్యమం ఎన్నో చిన్నచిన్న పత్రికలను నడిపి ఎంతమందినో ఉత్తమ జర్నలిస్టులుగా తీర్చిదిద్దింది. నిజాన్ని నిర్భయంగా రాయడం, రాసినదానికి కట్టుబడి ఉండటం, అందుకోసం తయారయ్యే ఏ అవరోధాన్నైనా ధైర్యంగా ఎదుర్కోవడం భారతదేశంలో జర్నలిస్టు వృత్తికి అంబేద్కర్ నేర్పిన పాఠాలే. అంబేద్కర్ జర్నలిజాన్ని ప్రజాపరం చేయడానికి, ప్రజల జీవన గమనంలో ఒక విడదీయరాని అంశంగా దాన్ని మలచడానికి తీవ్రంగా కృషిచేశారు.

కులంపునాదుల మీద జాతినిగాని, నీతినిగాని నిర్మించలేరని జాతీయోద్యమ నాయకులను ఆయన హెచ్చరించారు. ఈ దేశంలో ఒక జాతిగా అభివృద్ధి చెందాలంటే, దేశప్రజల్లో జాతీయతా భావాలు వెల్లివిరియాలంటే దానికి ఆటంకంగా ఉన్న కులవ్యవస్థను, అంటరాని తనం దురాచారాన్ని నిర్మూలించాలని ఆయన వారికి హితువుచెప్పాడు. భారతదేశంలో ధనిక పేద వ్యత్యాసాలనూ, నిర్మూలించినప్పుడే సమతాసమాజాన్ని నిర్మించగలం అని అంబేద్కర్ చెప్పారు. ఈ దేశంలో అనగారిన వర్గంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసి, మైనార్టీ వర్గాల ఐక్యసంఘటనగా ఏర్పడి భారతదేశంలో ఉన్న అసమాన సంబంధాలను కూల్చివేయాలని ఆయన ప్రబోధించారు. చాలామంది దళితులకు, దళితనాయకులకు అంబేద్కర్ అంటే రిజర్వేషన్ సాధించిపెట్టినవాడు లేదా తమకోసం కొన్ని హక్కుల్ని సాధించినవాడని అపారమైన మేదోసంత్తుల్ని కలిగినవాడు, రాజ్యాంగనిర్మాత అనుకుంటారు. అవన్నీ నిజమే కానీ అంబేద్కర్ అంటే ఒక సంపూర్ణ సామాజిక పరివర్తనను ప్రతిపాధించి ఆచరించిన విప్లవకారుడు, నేటికి నిరంతరం కర్తవ్యనిర్దేశనం చేస్తున్న వైతాళికుడు. ఆయన్ని విగ్రహ మహాత్ముడ్ని చేసి ఏప్రిల్ 14 వ తేదీనో, డిసెంబర్ 6 వ తేదీనో స్మరించుకునే ఒక పేరుగా మాత్రమే అంబేద్కర్ స్పూర్తిని కుదించివేశారు. ఈదేశంలో సమానత్వాన్ని సాధించడానికి, రాజ్యాధికారాన్ని సాధించడానికి అంబేద్కర్ చూపిన మార్గం, సిద్ధాంతం, ఇప్పటికీ సజీవంగా నిలిచిఉంది. మరి అంబేద్కర్‌ని పూర్తిగా వదిలేయడమో లేదా ఒక అంశాన్ని మాత్రమే తీసుకొని మిగితా అంశాలను వదిలేయడమో ఎందుకు చేస్తున్నాం.

ఈ దేశంలో అణగారిన వర్గాలకీ, ప్రజాస్వామ్యాన్ని కోరుకునే శక్తులకీ, దేశం ఆరోగ్యవంతమైన సూత్రాలమీద నడవాలని ఆకాంక్షించేవాళ్ళకి అంబేద్కర్ అవసరం. ఈ దేశం విప్లవం పూర్తిపేరు బాబాసాహెబ్ అంబేద్కర్. కళ్ళకు వెలుగు, భూమిక, ఒక ఓదార్పు, ఒక సంయమనం. ఒక సమస్యకు మార్గం. ఆ కాంతి కిరణాలను చేరుకుంటూ ఒక వెలుతురు ప్రపంచంలోకి అడుగుపెడదాం. అంబేద్కర్ ఆశయాల సాధనకు మనల్ని మనం పునంకితం చేసుకుందాం.....

**-ఇంద్రసేన్, సీనియర్ జర్నలిస్ట్.**




# ఉదయించే ఉద్యమాల సూర్యుడు.

## - నేడు జార్జిరెడ్డి వర్ధంతి.

జార్జ్ రెడ్డి... హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీ చరిత్రను లో చిరస్థాయి పేరు. విప్లవ విద్యార్థి ఉద్యమాలకు పురుడు పోసిన నేల. 1972 ఏప్రిల్ 14వ తేదీన తన 25వ ఏట హైదరాబాద్ చేగువేరాగా ప్రసిద్ధి చెందిన జార్జ్ రెడ్డి మతవాద శక్తులచే హత్య చేయబడ్డాడు. జార్జిరెడ్డి ఉస్మానియా యూనివర్సిటీలో ఫిజిక్స్‌లో పరిశోధక విద్యార్థి. కేరళలోని పాలక్కాడ్‌లో లీలా వర్గీస్, రఘునాథ్ రెడ్డి దంపతులకు జన్మించారు. తన తండ్రి వృత్తి కారణంగా కొల్లం, చెన్నై, వరంగల్‌లో చదివి చివరకు హైదరాబాద్‌లో ఓయులో విప్లవాల వేగుచుక్క గా నిలిచాడు. ఆ సమయంలో ఆంధ్రప్రదేశ్ రాజకీయాలలో అత్యంత ప్రభావవంతమైన విద్యార్థి నాయకులలో ఒకరు. అలాగే, ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్‌లో విద్యార్థి సంఘం ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ స్టూడెంట్స్ యూనియన్ (%ౄఊఖ%) వ్యవస్థాపకుడు. విద్యార్థి ఉద్యమాలతో పాటు జార్జ్ పేదల సంక్షేమం కోసం ఉద్యమ కార్యాచరణ చేపట్టాడు. క్యాంపస్ లో కులం, మతం పేరిట విద్యార్థులను వేధించే వారికి సింహ స్వప్నం అయ్యాడు.

### విద్యార్థి జీవితం:

జార్జ్ రెడ్డి విశ్వవిద్యాలయ బంగారు పతక విజేత, చరిత్ర, సాహిత్యం, తత్వశాస్త్రం మరియు అంతర్జాతీయ వ్యవహారాలను కూడా విస్తృతంగా అధ్యయనం చేశారు. అతను శిక్షణ పొందిన బాక్సర్ మరియు అకడమిక్ ఎక్సలెన్స్ యొక్క చిహ్నం మరియు 70వ దశకం ప్రారంభంలో చాలా మంది ఇంజనీర్లకు ప్రేరణ. జార్జ్ తరగతిలో తన ప్రశ్నకు సమాధానమివ్వడం ద్వారా అసాధారణ తెలివితేటలను కలిగి ఉన్నాడు, అతని ప్రొఫెసర్లకు ఎల్లప్పుడూ సవాలుగా ఉండేది. అతను తన విద్యా నైపుణ్యానికి మాత్రమే కాకుండా అతని సామాజిక స్పృహకు మరియు రాజకీయంగా శక్తి కలిగిన దెయ్యాలు మరియు బ్యూరోక్రాట్‌లకు వ్యతిరేకంగా చేసిన పోరాటానికి అతని తోటి విద్యార్థులచే ఎంతో గౌరవించబడ్డాడు.

### విద్యార్థి కార్యకర్తగా

దక్షిణాఫ్రికాలో వర్ణవివక్షకు వ్యతిరేకంగా సోవెటో విద్యార్థి తిరుగుబాటు, ఫ్రాన్స్‌లో విద్యార్థి ఉప్పెన, యుఎస్‌లో ఎమర్జింగ్ బ్లాక్ పాంథర్స్ ఉద్యమం స్ఫూర్తితో జార్జ్ రెడ్డి ఆ కాలంలోని ముఖ్యమైన రాజకీయ సంఘటనలైన నక్సల్బరీ మరియు శ్రీకాకుళంలో పోరాటం ప్రారంభించారు. ఎల్లప్పుడూ ఒక రకమైన సైద్ధాంతిక ప్రేరణను ప్రతిబింబించే బహదూర్ షా జఫర్ కవితను ఉటంకించండి.

### యువ, విద్యార్థి నాయకులకు స్ఫూర్తి.

"జీనా హైథో మర్ణ సీఖో, కదమ్ కదమ్ పర్ లడ్న సీఖో" (మీరు జీవించాలనుకుంటే చనిపోవడం నేర్చుకోండి, అడుగడుగునా పోరాడటం నేర్చుకోండి) అనే ఈ ప్రసిద్ధ పదాలు చాలా మంది విద్యార్థులకు మరియు నాయకులకు స్ఫూర్తినిచ్చాయని జార్జ్ ఎప్పుడూ నమ్మేవారు. అలాగే, అతను థియరిటికల్ ఫిజిక్స్‌లో తన పరిశోధనలను కొనసాగించినట్లయితే, అతను ఖచ్చితంగా నోబెల్ బహుమతిని గెలుచుకునేవాడని అతని అనుచరులు, ప్రొఫెసర్లు ఎప్పుడూ గుర్తు చేసుకుంటారు.

### జార్జి రెడ్డి మరణం:

జార్జ్ రెడ్డి తనను వ్యతిరేకిస్తున్న విద్యార్థి సంఘాలు, క్యాంపస్‌లో అతని అనుచరుల పట్ల విసుగు చెందిన రాజకీయ నాయకులు మరియు తమ వ్యాపారానికి అతను ముప్పు అని భావించే గూండాల బెదిరింపులను ఎప్పుడూ పట్టించుకోలేదు.

అతను ఒక వ్యక్తి సైన్యం, యాక్షన్ మనిషి. ఏప్రిల్ 14వ తేదీన ఉస్మానియా యూనివర్శిటీ ఇంజినీరింగ్ కాలేజ్ ప్రచారం జోరందుకుంది, ఇంజినీరింగ్ కాలేజ్ హాస్టల్-1లో మతవాద శక్తులచే దారుణంగా చంపబడ్డాడు. జార్జ్ అసెంబ్లీ ఎన్నికలలో గెలుపొందడం ఖాయం, కానీ అందరికి షాక్ ఇచ్చేలా, క్యాంపస్‌లో జన్ షాంగ్ ప్రతిపక్ష కార్యకర్త అతన్ని దారుణంగా హత్య చేశాడు. పగటిపూట చాలా భారీ మోడ్ సహాయంతో ఈ హత్యను ప్లాన్ చేసి అమలు చేసిన భారీ రాజకీయ శక్తి ఖచ్చితంగా ఉంది. భగత్ సింగ్, చేగువేరా, జార్జ్ వంటి గొప్ప నాయకులు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతారు.